ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526

గురువారం | 25-01- 2024 | సంపుటి: 14 , సంచిక: 293, నిజామాబాద్ పేజీలు : 12, వెల : 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

# పార్టీ మారట్లే..

## క్లారిటీ ఇచ్చిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



**తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్**
**-ప్రొటోకాల్, సమస్యలపైనే కలిశామని వెల్లడి**
**-డిఫేమేషన్ వేస్తామన్న సునీతా లక్ష్మారెడ్డి**

**హైదరాబాద్, జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి):** ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తాము కాంగ్రెస్ పార్టీలో చేరడం లేదని క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తామని చెప్పారు. నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్), కొత్త ప్రభాకర్‌రెడ్డి (దుబ్బాక), కె.మాణిక్‌రావు (జహీరాబాద్) వెళ్లి కలిసిన విషయం తెలిసిందే. ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఒకేసారి సీఎంతో భేటీ కావడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో వారు మీడియాతో మాట్లాడారు. తాము ఎవరితోనూ చర్చలు జరపలేదని, మెదక్ జిల్లా సమస్యలు వివరించేందుకే సీఎంను కలిశామని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చెప్పారు. కొందరు కావాలనే తమపై దుష్ప్రచారం చేస్తున్నారని, తమ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే పరువునష్టం దావా వేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సీఎంను కలిసి మెదక్ జిల్లా సమస్యల గురించి చెప్పామని, మొన్న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు. జిల్లాలో ప్రొటోకాల్ పాటించడం లేదని సీఎంకు ఫిర్యాదు చేశామని అన్నారు. మీడియా సమావేశంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ఉన్నారు.



# అయోధ్య మీరు వెళ్లొద్దు..

## తన క్యాబినెట్ మంత్రులకు మోదీ ఆదేశం

న్యూఢిల్లీ : రాంలల్లా దర్శనం కోసం అయోధ్య రామాలయానికి వెళ్లవద్దని ప్రధాని మోదీ తన క్యాబినెట్ మంత్రులకు సూచించారు. భారీ రద్దీ, ప్రోటోకాల్‌తో వీఐపీల కారణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా, మార్చిలో తమ అయోధ్య పర్యటనను ప్లాన్ చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర మంత్రులకు సూచించారు. ప్రస్తుతానికి అయోధ్యలోని రామ మందిరాన్ని సందర్శించడం మానుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం తన మంత్రివర్గ సహచరులకు సూచించారు. ప్రధాని మోదీ అధ్యక్షతన కేబినెట్ మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండడానికి మార్చిలో కేంద్ర మంత్రి అయోధ్యకు కార్యక్రమాలు చేయాలని అన్నారు.

**ప్రధాని మోదీ ఏం చెప్పారంటే..**

విపరీతమైన రద్దీ, ప్రోటోకాల్‌లతో వీఐపీల కారణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, మార్చిలో అయోధ్య పర్యటనను ప్లాన్ చేసుకోవాలని ప్రధాని మోదీ కేంద్ర మంత్రులకు సూచించారు. జనాలను అదుపు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రజల సౌలభ్యం, భద్రతకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పరిపాలనను కోరారు.

తరువాయి 4వ పేజీలో...

# స్క్రాప్ కింద షెడ్డులోకి కారు

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

### వచ్చే నెలలో మెగా డీఎస్సీ - గందమల్ల ప్రాజెక్టును పూర్తి చేస్తం



**భువనగిరి జనవరి 24(ప్రజాకలం ప్రతినిధి):** బీఆర్ఎస్ నేతల పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు. ఐదు ఆరు నెలల్లో బీఆర్ఎస్ నేతలు తీహార్ జైల్లో ఉంటారని అన్నారు. కేటీఆర్ కారు సర్వీసింగ్ కి పోయిందని అంటున్నారని, కానీ కారు సర్వీసింగ్ కు కాదు ఫిట్ నెస్ అయిపోయి స్క్రాప్ కింద షెడ్డుకు పోయిందని విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వచ్చే నెలలో మెగా డీఎస్సీ వేసి టీచర్ల పోస్ట్ లను భర్తీ చేస్తామన్నారు. గంధమల్ల ప్రాజెక్టును పూర్తి చేసి ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.

# మెహదీపట్నంలో స్కైవాక్ కు లైన్ క్లియర్..


## భూములిచ్చేందుకు కేంద్రం ఓకే



**హైదరాబాద్, జనవరి 24(ప్రజాకలం ప్రతినిధి):** హైదరాబాద్ మెహదీపట్నంలో స్కైవాక్ నిర్మాణానికి లైన్ క్లియర్ అయింది. స్కైవాక్ నిర్మాణానికి భూమి కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు త్వరలోనే స్కై వే నిర్మించనున్నట్లు హెచ్ఎండీఏ ప్రకటించింది. పెరిగిన ట్రాఫిక్ రద్దీ కారణంగా రోడ్లపై నడిచి వెళ్లే వారి భద్రత దృష్ట్యా ఇక్కడ స్కై వే నిర్మించాలనే ప్రతిపాదనలు ఎప్పటినుంచే ఉన్నాయి. రైతు బజార్ ప్రాంతంలో ఉన్న తమ భూములను ఇచ్చేందుకు కేంద్ర రక్షణ శాఖ అంగీకరించకపోవటంతో పీటముడి పడింది. రక్షణ శాఖ పరిధిలోని 0.51 ఎకరాల స్థలం తమకు బదిలీ చేయాలని గత ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవటంతో స్కై వాక్ పనులు నిలిచిపోయాయి. సీఎం రేవంత్ అధికారం చేపట్టాక.. జనవరి 5న ఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్రరక్షణ శాఖ మంత్రిని కలిసి ఈ విషయంపై చర్చించారు. అక్కడున్న డిఫెన్స్ జోన్ కు ఇబ్బంది లేకుండా కేంద్ర ప్రభుత్వం సూచించిన మార్పులకు అనుగుణంగా స్కై వే డిజైన్ లో సీఎం పలు మార్పులు చేయించారు. సవరించిన కొత్త ప్రతిపాదనలను ఇటీవలే కేంద్రానికి పంపించారు. దీంతో లేటెస్ట్ గా భూ కేటాయింపునకు కేంద్రం ఆమోదం తెలిపింది. మొత్తం 3,380 చదరపు గజాల స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించనుంది. బదిలీ చేసిన భూములకు బదులుగా కేంద్రం డిఫెన్స్ విభాగానికి రూ.15.15 కోట్ల విలువైన మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుంది. మరి కొంత స్థలానికి పదేండ్ల పాటు లైసెన్స్ రుసుం చెల్లించాలనే నిబంధన విధించింది. నాలుగు వారాల్లోనే ఈ భూములను అప్పగించేందుకు కేంద్ర రక్షణ శాఖ అంగీకరించింది. దీంతో వీలైనంత వేగంగా ఈ స్కైవే నిర్మాణం చేపట్టాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు.

# ఎంపీ వర్సెస్ మాజీ ఎంపీ..

**రాణాకెక్కిన చేవెళ్ల పంచాయతీ - రంజిత్ రెడ్డి తనను బెదిరించారని మాజీ ఎంపీ కొండా ఫిర్యాదు**
**కోర్టు అనుమతితో కేసు నమోదు చేసిన పోలీసులు - తన మనుషులను ఎలా కలుస్తావన్న రంజిత్**
**దమ్ముంటే తిరిగి తీసుకెళ్లాలన్న కొండా - మాటా మాటా పెరిగి తిట్ల దండకం? - రసవత్తరంగా మారిన రాజకీయం**




**హైదరాబాద్,జనవరి24 (ప్రజాకలం ప్రతినిధి):** చేవెళ్ల పంచాయతీ ఏకంగా పోలీస్ స్టేషన్ మెట్లెక్కింది. కార్యకర్తల విషయంలో ఎంపీ, మాజీ ఎంపీ మధ్య మాటల యుద్ధం కాస్తా కేసు నమోదు దాకా వెళ్లింది. బంజారాహిల్స్ లో నివసించే మాజీ ఎంపీ, బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఈ నెల 17న ప్రస్తుత ఎంపీ, బీఆర్ఎస్ నేత రంజిత్ రెడ్డి కాల్ చేశారు. తమ పార్టీకి చెందిన నాయకులను ఎందుకు కలుస్తున్నావ్.. సర్పంచులుతో ఎందుకు మాట్లాడుతున్నావంటూ రంజిత్ రెడ్డి తనతో అసభ్యంగా మాట్లాడారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెబుతున్నారు. ఈ నెల 20న బంజారాహిల్స్ పోలీసులకు కొండా ఫిర్యాదు చేశారు. ఎంపీ రంజిత్‌రెడ్డి ఫోన్‌లో తనను దూషించాడని, బెదిరింపులకు కూడా పాల్పడ్డారని కొండా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు సమయంలో తనను బెదిరించిన వ్యక్తి ఎవరనేది విశ్వేశ్వర్ రెడ్డి మీడియాకు వెల్లడించలేదు. పోలీసులకు ఆయన పేరు చెప్పినట్టు వివరించారు. సంస్కారంలేని వ్యక్తి చేసిన వ్యాఖ్యలపై తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందన్నారు. అతని పేరు చెప్పడానికి కూడా తన మనసు అంగీకరించడం లేదని చెప్పుకొచ్చారు. అలాంటి వ్యక్తులను తాను పట్టించుకోనని.. కానీ పార్టీ పెద్దల సూచన మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు కొండా తెలిపారు.

**ఇదేం బూతు పురాణం!**

కార్యకర్తల విషయంలో ఈ నెల 17న ఎంపీ రంజిత్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మధ్య జరిగిన ఫోన్ సంభాషణలో ఇద్దరు దుర్భాషలాడుకున్నారు. తన మనుషులను ఎలా కలుస్తారని కొండాకు ఫోన్ చేసి ఎంపీ రంజిత్ ప్రశ్నించారు. దీంతో.. దమ్ము ధైర్యం ఉంటే తన వాళ్లను తీసుకు వెళ్లు అని కొండా దీటుగా కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలోనే.. ఇద్దరి మధ్య మాట మాట పెరిగి..బండ బూతుల దాకా వెళ్లింది. ఇక ఇదే విషయమై పోలీసులకు కొండా కంప్లైంట్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను పోలీసులకు అందించారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు విచారణ జరిపి, కోర్టు అనుమతి తీసుకొని ఎంపీ రంజిత్ రెడ్డిపై కేసు నమోదు చేశారు.

**లోక్ సభ ఎన్నికల వేళ..** మరికొద్ది రోజుల్లోనే లోక్ సభ ఎన్నికల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. బీజేపీ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ తరఫున సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి బరిలోకి దిగుతారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో షెడ్యూల్ కు ముందే జరిగిన ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది. ఇరు పార్టీల మధ్య ఎలక్షన్ టైంలో ఏం జరుగుతుందోననే టెన్షన్ మొదలైంది.



## పెద్దాయన ఓటమికి.. కొడుకే కారణం

కరీంనగర్: మాజీ సీఎం కేసీఆర్ ఓటమికి ఆయన కొడుకు కేటీఆరే కారమని బీజేపీ ఎంపీ బండి సంజయ్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ కొడుకు కేటీఆర్‌కి అహంకారం తగ్గలేదని, ఆ కుటుంబానికి ప్రజలు గుణపాఠం చెప్పినా బుద్ధి రాలేదని విమర్శించారు. పదేళ్లు అబద్ధాలతో మోసం చేస్తూ కాలం గడిపారని దుయ్యబట్టారు. దీనిపై తాను చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. కుహనా మేధావులను కరీంనగర్ ప్రజలు నమ్మరన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆరెస్‌కు మూడో స్థానమే దక్కుతుందన్నారు. యాదిగిరిగుట్టను వ్యాపార కేంద్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌దే అని.. కేసీఆర్ కొడుకుతోనే పార్టీ భ్రష్టుపట్టిందంటూ మండిపడ్డారు.

# ఏసీబీ వలలో అవినీతి అధికారి..

## ఇప్పటి వరకు రూ.100 కోట్ల ఆస్తులు గుర్తింపు



హైదరాబాద్: అవినీతి నిరోధకశాఖ వలలో మరో భారీ తిమింగలం చిక్కింది. హెచ్ఎండీఏ పట్టణ ప్రణాళిక విభాగం డైరెక్టర్ శివబాలకృష్ణ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్టు ఏసీబీ గుర్తించింది. ప్రస్తుతం ఆయన మెట్రో రైల్ ప్లానింగ్ అధికారి, రెరాలో కార్యదర్శిగానూ కొనసాగుతున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచే ఏకకాలంలో 14 బృందాలు.. బాలకృష్ణ నివాసం, కార్యాలయాలు, బంధువుల ఇళ్లలో సోదాలు చేశాయి. ఇప్పటివరకు రూ.100 కోట్లకు పైగా స్థిర, చరాస్తులు గుర్తించారు. ఇంకా బ్యాంకు లాకర్లు తెరవాల్సి ఉంది.


**గుర్తించిన ఆస్తులు ఇవే..** రూ.40లక్షల నగదు, రెండు కిలోల బంగారం, స్థిర, చరాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు, 60 ఖరీదైన చేతి గడియారాలు, 14 మొబైల్ ఫోన్లు, 10 ల్యాప్‌టాప్‌లు గుర్తించారు. మొత్తం రూ.100 కోట్ల విలువైన ఆస్తులు బయటపడ్డాయి. బాలకృష్ణ నివాసంలో క్యాష్ కౌంటింగ్ యంత్రాలను సైతం అధికారులు గుర్తించారు. నాలుగు బ్యాంకు లాకర్లు సైతం గుర్తించినట్టు సమాచారం. తనిఖీలు గురువారం కూడా కొనసాగుతాయని అధికారులు తెలిపారు. హెచ్ఎండీఏలో ఉన్నప్పటి నుంచే ఈ ఆస్తులన్నీ కూడబెట్టినట్టు ఏసీబీ దర్యాప్తులో తేలింది. బ్యాంకు లాకర్లు, బంధువుల ఇళ్లలో సోదాలు ముగిస్తే మరికొన్ని ఆస్తులు బయటపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఉన్నతాధికారులు, రాజకీయ నేతల అండదండలతో రూ.కోట్లు కూడబెట్టినట్టు వచ్చిన సమాచారం ఆధారంగా ఏకకాలంలో ఏసీబీ సోదాలు కొనసాగిస్తోంది.

### జడ్పీహెచ్ఎస్ మడుపల్లిలో ఘనంగా
## జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు



మధిర జనవరి 24( ప్రజాకలం న్యూస్ ) జాతీయ బాలికా దినోత్సవ వేడుకల సమావేశానికి ప్రధానోపాధ్యాయులు సిహెచ్.సాధు సమాధానం అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా డాక్టర్ శీలం.ఇందిర,తెలుగు ఉపన్యాసకులు జి డి సి మధిర పాల్గొని ప్రసంగించారు. బాలికలనుద్దేశించి ప్రస్తుత సమాజంలో ఆడపిల్ల అనగానే చులకన భావన.మానవుడు ఎంత అభివృద్ధి చెందినా తల్లి గర్భంలో ఉన్నది ఆడ శిశువు అని తెలిస్తే బయట పడకుండానే హతమార్చే సంఘటనలు ఎన్నో.ఆడపిల్ల పుట్టిందని భార్యలను పుట్టింట్లో వదిలేసే భర్తలు ఉన్నారు.ఈ నేపథ్యంలోబాలికల ఉన్నతి కోసం కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు అనేకం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాయి.హక్కుల సాధన,సంరక్షణ కోసం చట్టాలను అమలు చేస్తున్నాయి.దీంతో బాలికలు ఉన్నత చదువుల్లోనే కాదు ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. సుకన్య సమృద్ధి యోజన,భేటీ బచావో,బేటి పడావో కార్యక్రమాలను ప్రారంభించారు. బాలికాసమృద్ధి యోజన,కె.సి.ఆర్ కిట్,కల్యాణలక్ష్మి,షాదీముబారక్,బాలికా సంరక్షణ యోజన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు వై.కోటారెడ్డి, ఉపాధ్యాయులు తోట.నరసింహారావు,బూసా. కోటేశ్వర రావు, కంచిపోగు.ఆదాము,జె.యెహోషువ,శీలం.రామిరెడ్డి తోట.జ్యోతిర్మయి, కే.కృష్ణయ్య, బి.రాణి,బి.చైతన్య, సిహెచ్.చిట్టిబాబు ఎన్.సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

### కోరుట్ల నియోజకవర్గంలో కానరాని
# సిఎస్ఆర్ స్వతంత్ర అభ్యర్థి



## అయోమయంలో సిఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు
### - నమ్ముకున్న నాయకుడే నట్టేట ముంచాడని ఆందోళనకు గురవుతున్న సిఎస్ఆర్ నాయకులు
### - నాన్ లోకల్ అభ్యర్థులను నమ్మనే నమ్మవద్దని ప్రజలు అక్కడక్కడ అనుకుంటున్నారు..

మెట్ పల్లి జనవరి 25 (ప్రజాకలం ప్రతినిధి) : ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గం నుండి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన చెన్నమనేని శ్రీనివాసరావు నియోజకవర్గంలో కనిపించకుండా పోవడంతో అటు ప్రజలు, ఇటు కార్యకర్తలు, ఇంకోచోట నాయకులు అయోమయానికి గురవుతున్నారు. ప్రజలకు బాసటగా ఉంటూ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి తెలంగాణ రాష్ట్రంలోనే కోరుట్ల నియోజకవర్గానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేస్తానని గల్ఫ్ బాధితులకు అండగా ఉంటానని, రైతులకు మేలు చేసే విధంగా ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని తెరిపిస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అన్ని కనుమరుగయ్యాయి.. ఇదిలా ఉంటే అతన్నీ నమ్ముకొని ఇతర పార్టీలో నుండి సి ఎస్ ఆర్ వున్న పార్టీలో చేరీ సి ఎస్ ఆర్ ని నమ్ముకొని సి ఎస్ ఆర్ పార్టీ నుండి నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు శ్రమించారు. ఎన్నికల్లో పార్టీ నిర్ణయాలు పథకాలు ప్రజల్లోకి చేరలేకపోవడంతో సిఎస్ఆర్ పార్టీ ఓటమిపాలైంది..

**అయోమయంలో సి ఎస్ ఆర్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎటువైపు వెళ్ళాలో దిక్కుతోచని పరిస్థితి.......**

కోరుట్ల నియోజకవర్గం నుండి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన చెన్నమనేని శ్రీనివాసరావు కార్యకర్తలకు ప్రజలకు నాయకులకు ఎన్నికల్లో పార్టీ గెలిచిన తర్వాత అందరికీ అండగా ఉంటానని భాష చేసి చివరికి నియోజకవర్గానికి దూరమయ్యాడు దీంతో కార్యకర్తలు నాయకులు నిరుత్సాహంలో పడ్డారు ఆయా పార్టీలను వదిలి అయన వున్నపార్టీలో చేరితే చివరికి నిరాశ నిష్ప్రవ మిగిలిందని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యకర్తలు నాయకులు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని ప్రజలు అయోమయంలో పడుతున్నాట్లు సమాచారం.

**నమ్ముకున్న నాయకుడే నట్టేట ముంచాడని సి ఎస్ ఆర్ నాయకులు...**

కోరుట్ల నియోజకవర్గం నుండి సి ఎస్ ఆర్ పార్టీ సింహం గుర్తు పైన పోటీచేసిన స్వతంత్ర అభ్యర్థి శ్రీనివాసరావు గెలిచిన ఓడిన నియోజకవర్గం లో ఉంటూ ప్రజల కష్టసుఖాలను నాయకుల అభివృద్ధి పట్ల, నియోజకవర్గ అభివృద్ధి పట్ల, శ్రమిస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి తీరా ఎన్నికల్లో ఓడిపోవడంతో నేరుగా జారుకోవడంతో సిఎస్ఆర్ నాయకుల్లో అలజడి మొదలైంది. నమ్మించి నట్టేట ముంచిన సీఎస్ఆర్ కు తగిన గుణపాఠం నేర్పుతామని సి ఎస్ ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు వారి అభిప్రాయాలను తెలిపారు..

### ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్
## కొత్త సంఘం ఎన్నిక



తల్లాడ జనవరి 24 ( ప్రజా కలం న్యూస్) : రాష్ట్ర రవాణా శాఖ కాని స్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ సంఘం కొత్త కార్య వర్గం ఏర్పడింది. నాగోల్ లోని రవాణా శాఖ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ నందు జరిగిన ఎన్నికల్లో సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా తల్లాడ కు చెందిన దుర్గం నవీన్ కుమార్ ను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్ను కున్నారు. ఎన్నికల అధికారిగా మేడ్చల్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డి ప్రదీప్ రామకృష్ణ, రిటైర్డ్ ఏవో ముంతాజ్ వ్యవహరించారు. కొత్తగా ఎన్ని కైన సంయుక్త కార్యదర్శి నవీన్ మాట్లాడుతూ... రవాణా శాఖ కానిస్టేబుల్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నవీన్ ను మంత్రి పొంగులేటి మరియు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి గారు శుభాకాంక్షలు తెలియచేశారు

# బాలికలు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి



## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### - అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
### - జాతీయ బాలికల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,జనవరి 24:(ప్రజా కలం ప్రతినిధి)బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం వేడుకలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ,అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని,ఆ పరిస్థితి నేడు మారి బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు.మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని,బాలికలు ఈ రంగంలో రాణించలేరు అనేఅపోహలను తొలగించే దిశగా ఇక్కడ ఉన్న బాలికలంతా విద్య,వైద్యం,క్రీడలు, సాంస్కృతిక, మొదలైన వివిధ అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.చిన్న వయసులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా,ఐఏఎస్,ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా,వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,మనకు ఆసక్తి ఉన్న రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు కృషి చేస్తూనే బేసిక్ ఎడ్యుకేషన్ సాధించాలని అన్నారు.సమాజంలో మహిళలు మానసికంగా అధికంగా దృఢంగా ఉంటారని,అదే దృఢత్వంతో ఆసక్తి ఉన్న రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,ప్రస్తుతం మనం ఉన్న భవనం ఒకే రోజులో నిర్మించలేదని,పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకుని 3 సంవత్సరాలు కృషి చేయడం వల్ల మనం ఉన్న భవనం ప్రస్తుత రూపం సంతరించుకొందని,అదేవిధంగా రాబోయే ఐదు,పది సంవత్సరాలలో మనం ఏ స్థాయిలో ఉండాలనుకున్నావో నిర్దేశించుకుని దాని సాధన దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.ప్రతి ఒక్కరికి ప్రపంచంలో ఒకే సమయం అందుబాటులో ఉంటుందని,సమయాన్ని ఎవరైతే సమర్ధవంతంగా వినియోగించుకుంటారో వారే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు.మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ బాగా చదువుకొని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించాలని అన్నారు.జాతీయ బాలిక దినోత్సవం వేడుకలలో బాలికలు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు,బాల్య వివాహంపై చేసిన స్కిట్ ను విద్యార్థినులతో కలిసి కలెక్టర్ తిలకించారు. అనంతరం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి మెమెంటోలు,బహుమతులను కలెక్టర్ అందజేశారు.అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో విద్యార్థినులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,సిడబ్ల్యుసి చైర్మన్ శ్రీధర్, సిడిపిఓ లు కవిత,స్వరూప రాణి,డి.ఆర్.బి.సుగుణ,డి.హెచ్.ఈ.డబ్ల్యూ. కో ఆర్డినేటర్ దయా అరుణ,సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న,సి.హెచ్.ఎల్ కోఆర్డినేటర్ ఉమా,జెండర్ స్పెషలిస్ట్ జే.సుచరిత, సి.హెచ్. స్వప్న,ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ ఎస్.సంధ్యా రాణి,అకౌంటెంట్ ఎం.సమత,సంబంధిత అధికారులు,విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్
## దంపతులను సన్మానించిన నాయకులు



తల్లాడ జనవరి 24 (ప్రజా కలం న్యూస్): సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ దంపతులను తల్లాడ మండల నాయకులు బుధవారం సత్తుపల్లిలో కలిశారు. ఈ సందర్భంగా వారిని నాయకులు శాలువాలతో సన్మానించారు. గోపాలపేట గ్రామ నాయకులు ఆ గ్రామంలో కమ్యూనిటీ హాల్ ప్రారంభానికి హాజరుకావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అదేవిధంగా గ్రామంలో బుగ్గవాగు మీద బ్రిడ్జి, రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు(కెవీ),దిరిశాల నరసింహారావు, తెదేపా తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు, గోపాలపేట గ్రామ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, ఉపసర్పంచ్ చల్లగుండ్ల కృష్ణ, నాయకులు పేరసాని వెంకటయ్య, నున్నా తిరుమలయ్య, రాయల సీతారామారావు, అమరనేని సత్యనారాయణ, కూచిపూడి రమేష్, పేరసాని సత్యనారాయణ, సాయిన్ని నాగయ్య, పేరసాని రాజేశ్వరరావు, నున్న శ్రీనివాసరావు, తాళ్ల వెంకటేశ్వర్లు, దారా ఫ్రాన్సిస్, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న రైతు పక్షపాతి నిరంజన్ రెడ్డి
### పలువురికి పరామార్శలతో పాటు భీమా చెక్కు అందజేత



వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి/ జనవరి 24/ ప్రజా కలం న్యూస్ : పెద్దగుడెం గ్రామానికి చెందిన నాగపురి. ఆంజనేయులు రెండు ఎద్దులు ప్రమాదంలో మరణించాయి. ఇట్టి విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి నిర్లక్ష్యంతో ముగజీవుల ప్రాణాలు పోయినాయని సానుభూతి తెలిపారు.వ్యవసాయంపై ఆధారపడి జీవించే ఆంజనేయులు కి తాను స్వయంగా పెంచిన రెండు కోడెలను అందించారు. నిరంజన్ రెడ్డి ఉదారతకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా గ్రామములో చనిపోయిన పార్టీ కార్యకర్త వెంకటమ్మ కుమారుడు సాయికుమార్ కి 2లక్షల రూపాయల జీవిత భీమా చెక్ అందజేశారు. పట్టణములో 12వ వార్డ్ వడ్డే.రమేష్ ఇటీవల ప్రమాదానికి గురై చేయి ఫ్రాక్చర్ అయినది వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. మండల పార్టీ అధ్యక్షులు అల్లుడు కుటుంబానికి నిరంజన్ రెడ్డి పరామర్శ... పెబ్బేర్ మండల పార్టీ అధ్యక్షులు వనం.రాములు అల్లుడు వరుణ్ యాదవ్ ప్రమాదంలో మరణించాడు. ఇట్టి విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి వరుణ్ తల్లితండ్రులను పరామర్శించి నాకు అత్యంత సన్నిహిత కుటుంబములో విషాదం జరగడం దురదృష్టకరం. అని ఈ లోటు పుడ్చలేంది మనో నిబ్బరంతో వుండాలని అన్నారుఈ కార్యక్రమంలో చైర్మన్లు గట్టు. యాదవ్,కరుణశ్రీ,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,చెన్నారాములు,గౌని.బుచ్చారెడ్డి,వైస్ చైర్మన్.కర్రేస్వామీ,పాతపల్లి.గోవిందు,కౌన్సిలర్స్,మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం,వనం.రాములు సర్పంచ్ కొండన్న,దేవేందర్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,లక్ష్మీకాంత్ రెడ్డి,అశోక్ కుమార్, తిరుమలయ్య, బుచ్చిబాబు,బాలస్వామి,కౌన్సిలర్ అలివేలు గోపాల్, సత్తి, బాలస్వామి , వడ్డే.రాజు ,వడ్డే.యాదగిరి,వడ్డే.శ్రీహరి,శ్రీనివాస్ మాజీ సర్పంచ్ నరసింహ,సునీల్ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాకలం నూతన క్యాలెండర్ ను
### ఆవిష్కరించిన తహాశీల్దార్ రవికుమార్..



తల్లాడ, జనవరి 24 (ప్రజా కలం న్యూస్): ప్రజాకలం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ స్థానిక తహాసిల్దార్ వి.రవికుమార్ తన కార్యాలయంలో బుధవారం రైతు సంఘం జిల్లా నాయకులు తాతా భాస్కరరావు, ఆ పత్రిక స్టాప్ రిపోర్టర్ మెహరాజ్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాకలం దినపత్రికను, నా ద్వారా ఆవిష్కరించబడటంలి ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అంతే కాకుండా ప్రజల పక్షాన పనిచేసే ఏకైక పత్రికలి గా ఈ దినపత్రిక నిలిచిందని మండలంలో ప్రజలకు అధికారులకు ఒక వారధిగా నిలిచిందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం మేహారాజ్ మాట్లాడుతూ పత్రిక ఆవిష్కరణకు సహకరించిన ఎమ్మార్వో కు ఈ సందర్భంగా రోబో కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి సీనియర్ పాత్రికేయులు నారాయణరావు, యమ్.డి బహుదూర్, యమ్.డి ముస్తఫా, మోదుగు జయరాజు, గొడ్ల ప్రశాంత్ ( చెర్రీ),గొడ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి నివాసానికి దీపాదాస్ మున్షీ




ఖమ్మం జనవరి 24( ప్రజాకలం న్యూస్) : హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ ఇన్ చార్జ్ దీపాదాస్ మున్షీ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసానికి బుధవారం ఉదయం వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి ఆహ్వానం మేరకు మున్షీ వారి నివాసానికి వెళ్లారు. ఇంటికి వచ్చిన దీపాదాస్ మున్షీని అతిథి మర్యాదలతో పొంగులేటి సత్కరించారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య రాబోవు పార్లమెంట్ ఎన్నికలు తదితర రాజకీయ అంశాలపై ప్రస్తావన జరిగినట్లు తెలుస్తోంది.

## తల్లాడ ఈవో ఉమాను సన్మానించిన పాలకవర్గం, నాయకులు



తల్లాడ జనవరి 24 (ప్రజా కలం న్యూస్) : తల్లాడ మేజర్ పంచాయతీ ఈవోగా విధులు నిర్వహించి, బదిలీపై వెళ్తున్న ఉమాను తల్లాడ పంచాయతీ పాలకవర్గం, నాయకులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, దగ్గుల శ్రీనివాసరెడ్డి శాలువాలు, పూలమాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈవోగా పంచాయతీకి ఆమె మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, సీనియర్ నాయకులు వేమి శెట్టి నాగన్న, తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, పొట్టేటి బ్రహ్మారెడ్డి, బొడ్డు రామ్ లక్ష్మణ్, వార్డు మెంబర్ తేల్లూరి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఉత్తమమైన విద్యను అందించాలి
### అంగన్వాడీలకు ఆర్డర్ కాపీలను అందజేసిన ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి/ జనవరి 24/ ప్రజా కలం న్యూస్ :వనపర్తి నియోజకవర్గ ప్రాజెక్ట్ పరిధిలోని మినీ అంగన్వాడీలలో విధులు నిర్వహించే టీచర్లను అప్గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం పదోన్నతిని కల్పించింది.వనపర్తి ప్రాజెక్టు పరిధిలో మొత్తం 27 మంది టీచర్లు విధులు నిర్వర్తిస్తుండగా మొదటి విడతగా 19 మంది టీచర్లకు పదోన్నతి కల్పిస్తూ జారీచేసిన ఆర్డర్ కాపీలను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయా అంగన్వాడి కేంద్రాల టీచర్లకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతులు పొందిన టీచర్లు విద్యార్థుల కు ఉత్తమమైన విద్యాబోధన అందించాలని విద్యార్థులకు పూర్వపు విద్యనే భవిష్యత్తు మార్గాలను నిర్దేశిస్తుందని ఆయన సూచించారు.కార్యక్రమంలో సిడిపిఓ కృష్ణ చైతన్య సూపర్వైజర్లు హజీరా, జ్యోతి, సుధా, ఈదమ్మలు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు...

## నువ్వుల విత్తన శుద్ధిపై

# రైతులకు అవగాహన



రుద్రంగి, జనవరి 24, (ప్రజాకలం ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో ప్రొఫెసర జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల పొలాస, జగిత్యాల విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా పాల నర్సు వ్యవసాయ క్షేత్రంలో నువ్వులలో విత్తన శుద్ధి, పంట విత్తడం రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. నువ్వులలో తొలి దశలో ఆశించే తెగుళ్ళ నుండి పంటను కాపాడుకోడానికి కిలో విత్తనానికి 3గ్రా. మాంకోజెబ్ తో విత్తన శుద్ధి చేయాలని, పంట తొలి దశలో రసం పీల్చే పురుగుల బారి నుండి కాపాడడానికి ఇమిడాక్లోప్రిడ్ 2.0 మి.లీ కిలో విత్తనానికి కలిపి శుద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల, పొలాస విద్యార్థులు వేముల అఖిల, మెరుగు సింధూజ, గాలి అమూల్య, చిలుకుల సుష్మప్రియాంక, వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్, గ్రామ రైతులు పాల నర్సు, గంగు, గణేశ్, బానోత్ రాజు, కుర్తిలాల్, అజ్మెర రవిందర్ మరియు రైతులు పాల్గొన్నారు.

# వాసవి గార్డెన్ అధ్యక్షులుగా కోట కిరణ్



మెట్ పల్లి, జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి) :పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంస్థ వాసవి గార్డెన్ అధ్యక్షులుగా కోట కిరణ్ కుమార్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి నియమించారు. వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ నియమాకం పట్ల స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు సెల్ పాయింట్ అసోసియేషన్ సభ్యులు పలువురు అభినందనలు తెలిపారు.

# గంజాయి చాక్లెట్ల కలకలం



పెద్దపల్లి,జనవరి 24:(ప్రజా కలం ప్రతినిధి) పెద్దపల్లిలో గంజాయి చాక్లెట్లు కలకలం సృష్టించాయి.ఉత్తరప్రదేశ్ కు చెందిన అస్సలన్ అన్సారి పెద్దపల్లి అమర్ నగర్ లోని వెల్డింగ్ షాప్ లో పనిచేస్తున్నాడు.అయితే ఇతను గంజాయికి అలవాటు పడి ఉత్తరప్రదేశ్ నుంచి గంజాయి చాక్లెట్లు తీసుకువచ్చి విక్రయాలు జరుపుతున్నాడు.ఈ సమాచారం అందుకున్న పెద్దపల్లి ఎస్సై మల్లేష్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం అతని అదుపులోకి తీసుకొని 51 గంజాయి చాక్లెట్లకు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.


# గాయత్రి కళాశాలలో స్టాక్ మార్కెట్ పై అవగాహన

పెద్దపల్లి,జనవరి24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) స్టాక్ మార్కెట్లో ఒడిదుడుకులపై పెట్టుబడిదారులకు అవగాహన అవసరమని ఎంసీఎక్స్ మెటల్ అండ్ ఎనర్జీ సంస్థ సీనియర్ ప్రతినిధి యు.వి వెంకట కుమార్ పేర్కొన్నారు.జిల్లాలోని గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాల బీకాం,ఎంకాం విద్యార్థినులకు మూలధన మార్కెట్లలో పొదుపు చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టే ముందు ఆయా సంస్థల పురోగతి,వ్యాపార వాణిజ్యస్థాయి మార్కెట్లో షేర్ క్యాపిటల్,టర్నోవర్,ఉద్యోగుల సంఖ్య, తదితర విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు.అగ్రశ్రేణి కార్పోరేట్ సంస్థల పని తీరు పరిశీలించాలని,స్టాక్ కు కమోడిటీకి వ్యత్యాసాలతో పాటు కమోడిటీలో వర్తకం చేస్తున్నప్పుడు కలిగే ప్రయోజనాలను వాటిలో రిస్క్ నష్టాలను వివరించారు.ఈ సదస్సులో కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్,ప్రిన్సిపల్ జే.రవీందర్,లెక్చరర్స్ పాల్గొన్నారు.



# కుటుంబ ఆర్థిక భద్రతకు భరోసా ఇన్సూరెన్స్

## - బాధిత కుటుంబాలకు శ్రీరామ్ చెక్కులు అందజేసిన ఏజీఎం సురేష్




కాల్వ శ్రీరాంపూర్,జనవరి 24:(ప్రజా కలం ప్రతినిధి)ప్రతి కుటుంబానికి లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక భద్రత కల్పిస్తుందని, సంపాదించే వ్యక్తి ఏ కారణం చేతనైనా చనిపోతే కుటుంబానికి అండగా ఉ ంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏజీఎం అట్ల సురేష్ అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామానికి చెందిన కొట్టే అజయ్ గత మూడు సంవత్సరాల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో రూ 30 వేల పాలసీ తీసుకున్నారు. కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.కాగా అజయ్ భార్య నామిని అయినా కొట్టే శిరీష కు రూ 7 లక్షల 36 వేల శ్రీరామ్ చెక్కును ఏటీఎం అట్ల సురేష్ అందజేశారు.అదే కాకుండా నామిని కొట్టే శిరీష కు 12 సంవత్సరాలుగా ప్రతి నెలకు రూ 3 వేల చొప్పున పింఛన్ వస్తుందని ఆయన తెలిపారు.అదే కాకుండా కనుకుల గ్రామానికి చెందిన సురువు శ్రీలత గత మూడు సంవత్సరాల క్రితం శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ లో రూ 12 వేల శ్రీ లైఫ్ పాలసీ తీసుకుంది.గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా ఆమె కుమార్తె అయిన నామిని గౌతమి కి ఒక లక్ష 76 వేల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఏజీఎం అట్ల సురేష్ మాట్లాడుతూ సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా చనిపోతే ఆ కుటుంబం వీదిన పడకుండా ఆర్థికంగా కాపాడుతుందన్నారు.ప్రతి కుటుంబం ఆర్థిక భద్రత లో భాగంగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు.ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉంటే కట్టిన పాలసీకి వడ్డీ,బోనస్

తో కలిపి డబ్బులు వస్తాయని వెల్లడించారు.ఇన్సూరెన్స్ అనేది మంచి పథకం అని అందరూ సంపాదించే దాంట్లో ఎంతో కొంత దాచుకోవాలన్నారు. తాము నడిపే వాహనాలకు ఇన్సూరెన్స్ చేసుకునే వారు,తనకు ఇన్సూరెన్స్ చేయించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాదని ఆరోగ్యం ఉన్నవారికి కూడా ప్రమాదాలు పొంచి ఉంటాయని,ప్రతి ఒక్కరు ఇన్సూరెన్సీ పై అవగాహన పెంచుకొని ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు.అది భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ లు గుర్రం శివ,గుండెల్లి అనిల్,పిట్టల శివకుమార్,నూనె ప్రశాంత్,డెవలప్మెంట్ ఆఫీసర్స్ వడ్లకొండ వివేక్,కర్రే కుమారస్వామి,గుజ్జు బుచ్చారావు,బాలే శివప్రసాద్,ఓజ్జ శ్రీనివాస్,అమ్ముల రమేష్,దూరం సతీష్,గరిగంటి సుమలత. సేల్స్ ఆఫీసర్స్ గాండ్ల శంకరయ్య, జనగామ శ్యామ్,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరిపాలన తీరుపై విద్యార్థినులకు అవగాహన

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - జిల్లా సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించేలా కలెక్టరేట్లో మ్యూజియం ఏర్పాటు**

**- విద్యార్థినులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ శాఖల పనితీరును వివరించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి,జనవరి 24:(ప్రజాకలం ప్రతినిధి)జిల్లాలో ప్రజలకు పరిపాలన ఏవిధంగా అందుతుందో అనే అంశంపై విద్యార్థి దశ నుంచి అవగాహన కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం వేడుకల అనంతరం బాలికలతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖలను సందర్శించి వాటి పనితీరును వివరించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,బ్రిటిష్ కాలం నుంచి కలెక్టర్ వ్యవస్థ ఉందని,గతంలో భూ పన్ను వసూలు చేసేందుకు ఈ వ్యవస్థను ఉపయోగించే వారని,మనకు స్వాతంత్ర్యం లభించిన తర్వాత దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సూచనల మేరకు మన దేశంలో ప్రజా అనుకూల పాలన అందించేందుకు దోహదపడేందుకు కలెక్టర్ ల వ్యవస్థను కొనసాగించారని అన్నారు.ప్రస్తుతం ప్రజల ఆశయాల సాధన దిశగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని,ప్రజలకు వివిధ రకాల సేవలు ఒకే చోట నుండి అందించాలనే ఉద్దేశంతో సమీకృత కలెక్టరేట్ లను నిర్మించుకున్నామని అన్నారు.జిల్లా లోని వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు అందే సేవలు, నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు.అనంతరం పిల్లల తో కలిసి మ్యూజియంను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన చారిత్రక అంశాలను వివరించారు.సుమారు 20 కోట్ల సంవత్సరాల నుండి 6 కోట్ల సంవత్సరాల క్రితం నాటి వృక్ష శిలాజాలు,డైనోసార్ ఎముక శిలాజాలు,చేప శిలాజాలు,పాతరాగి యుగం పనిముట్లు,శాతవాహన,బ్రిటీష్ కాలానికి చెందిన నాణేలు,మొదలైనవి మ్యూజియంలో ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.మన పెద్దపల్లి జిల్లాలో ప్రాముఖ్యమైన ప్రదేశాలకు సంబంధించిన ఫోటోలను కలెక్టర్ విద్యార్థులకు వివరించారు. జిల్లాలోని ప్రముఖమైన ప్రదేశాలకు విద్యార్థులను త్వరలో ఎడ్యుకేషన్ టూర్ తీసుకొని వెళ్లడానికి కార్యచరణ రూపొందిస్తున్నామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్,సుల్తానా బాద్,అంతర్గాం కె.జి.బి వి.విద్యార్థ నిలు, సుల్తానాబాద్ సెయింట్ మెరిస్ స్కూల్ విద్యార్థినులు,తదితరులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ మాజీ సీఎం కర్పూరి ఠాకూర్ కు భారతరత్న

## - హర్షం వ్యక్తం చేసిన నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు



పెద్దపల్లి,జనవరి24: (ప్రజా కలం ప్రతినిధి) బీహార్ మాజీ సీఎం కార్పురి ఠాకూర్ కు కేంద్ర ప్రభుత్వం మంగళవారం భారతరత్న అవార్డు ప్రకటించింది.ఆయనకు జననాయక్ అనే పేరు కూడా ఉండేది.ఆయన శత జయంతి సందర్భంగా కర్పూరి ఠాకూర్ కు భారతరత్న అవార్డు ప్రకటించారు. ఆయనకు మరణానంతరం కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న అవార్డు ప్రకటించడం ఆసక్తికర పరిణామం.ఆయన సోషలిస్టు పార్టీ భారతీయ క్రాంతి దల్ పార్టీ తరఫున 1970 డిసెంబర్ నుంచి 1971 జూన్ వరకు బీహార్ సీఎంగా పనిచేశారు.తిరిగి 1977 డిసెంబర్ నుంచి 1979 ఏప్రిల్ వరకు సీఎం గా ఉన్నారు.1988 ఫిబ్రవరి 17న ఆయన మరణించారు.బీహార్ లోని సమస్తిపూర్ జిల్లా కర్పూరి గ్రామం (పితంజుహియా)లో1924 జనవరి 24 గోకుల్ ఠాకూర్,రామ్ దులారిదేవి దంపతులకు జన్మించారు.విద్యార్థిగా ఉన్నప్పుడు అఖిల భారత విద్యార్థి సమక్షంలో పనిచేశారు.దేశ స్వతంత్రం కోసం క్విట్ ఇండియా ఉద్యమంలో పనిచేసి 26 నెలల పాటు జైలు పాలయ్యారు.తిరిగి 1952లో జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు.జన నాయక్ కర్పూరి ఠాగూర్ కు కేంద్ర ప్రభుత్వం దేశంలో అత్యున్నతమైన భారతరత్న అవార్డు ఇవ్వడం పట్ల కాల్వశ్రీరాంపూర్ మండల నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ,ప్రధాన కార్యదర్శి సొన్నాయిటెంకం ప్రేమ్ సాగర్ లు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోలుత ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు రిజర్వేషన్ అమలు చేసిన నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ కర్పూరి ఠాకూర్ అని వారు కొనియాడారు.

# టీ,టిఫిన్ సెంటర్ ప్రారంభించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి /వనపర్తి /జనవరి 24/ ప్రజా కలం న్యూస్ :బి.ఆర్ .యస్ పార్టీ నాయకుడు సూర్యవంశం. మునికుమార్,శిరీష దంపతులు జమ్మిచెట్టు దగ్గర ఏర్పాటు చేసిన టీ టిఫిన్ సెంటర్ ప్రారంభించారు. బి.ఆర్ . యస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.పూజా నిర్వహణ అనంతరం టీ సేవించి నిర్వాహకులను సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ గట్టు యాదవ్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ నాయకులు పాకనాటి.కృష్ణ, సదుర్ల.రమేష్,గులాం ఖాదర్, గంధం.పరంజ్యోతి,బొడ్డుపల్లి.పరుశురాం, ఖాన్,స్టార్.రహీమ్, ఇమ్రాన్,శరవంద,యువత అధ్యక్షులు సూర్యవశం. గిరి, చిట్యాల.రామ,బాలరాజు,మోహన్ యాదవ్,రాజోలి.నిరంజన్ పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ యాత్ర ను

# అడ్డుకోవటం సిగ్గు చేటు

## - జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదల్ అధ్యక్షుడు అందే మారూతి బాపూజీ

మెట్ పల్లి, జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి) :రాహుల్ గాంధీ యాత్ర ను అడ్డుకోవటం సిగ్గు చేటని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదల్ అధ్యక్షుడు అందే మారూతి బాపూజీ అన్నారు.



బుధవారం మెట్ పల్లి పట్టణం లో ఎర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతు అస్సాం లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో న్యాయి యాత్ర గ్రుహటి లోకి ప్రవేశించ కుండా చేసి పోలిసులు బారికేడ్లను ఎర్పాటు చేసి అడ్డుకోవటం దారుణం అన్నారు.దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీకి వస్తున్న అదరణ నను చుసి ఓర్వలేక అస్సాం ముఖ్యమంత్రి హేమంతబిష్వశర్మ ఈఘటనకు పాల్పడటం మతత్వవాదులను,పోలీసులను ఉసిగొల్పాడని విమర్శించారు. రాహుల్ గాంధీకీ బద్రత పెంచాలని,ఘటన జరిపిన ముఖ్యమంత్రి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మరోమారు ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే చుస్తు ఉరుకునేది లేదని హెచ్చరించారు.

## వనరులను సద్వినియోగం చేసుకొని

# జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి

## - అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్




ఓదెల,జనవరి 24:(ప్రజా కలం ప్రతినిధి)బాలికలు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సూచించారు.బుధవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ఓదెల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని తనిఖీ చేసి అక్కడ నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ పిల్లలకు అందిస్తున్న భోజనం నాణ్యత,విద్యార్థినిలకు కల్పిస్తున్న సౌకర్యాలు,తదితర అంశాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,చదువు ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉందని అన్నారు.విద్యార్థినులు తమ వద్ద అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిర్దేశించుకున్న లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని,బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ మీ గమ్యాలకు సురక్షితంగా చేరుకోవాలి..


## - ఇబ్రహీంపట్నం ఎస్ ఐ ఉమాసాగర్




మెట్ పల్లి జనవరి 24 ( ప్రజాకలం ప్రతినిధి) :ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ మీ మీ గమ్యాలకు క్షేమంగా చేరుకోవాలని ఇబ్రహీంపట్నం ఎస్ ఐ ఉమాసాగర్ అన్నారు. బుధవారం.ఇబ్రహీంపట్నం గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత నియమాల పైన గ్రామ ఆటో డ్రైవర్లకు,ఎస్ ఐ ఉమసాగర్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే ఆటో డ్రైవర్లు, బైక్ రైడర్లు ఇతర వాహనచోదకులు అందరూ తగిన ట్రాఫిక్ నియమాలనుఅనుసరిస్తూ క్షేమంగానే మీ మీ గమ్యాలను సురక్షితంగా చేరుకోవాలన్నారు. తొందరపాటుతో ట్రాఫిక్ నియమాలను బేకాతరు చేస్తూ అతివేగంగా బండి నడుపుతూ ప్రాణాలను పణంగా పెట్టవద్దని సూచించారు.

# ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి..

## - మెట్ పల్లి ఎస్ ఐ చిరంజీవి




మెట్ పల్లి జనవరి 24 ( ప్రజా కలం ప్రతినిధి) : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మెట్ పల్లి ఎస్ఐ చిరంజీవి అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలమేరకుపట్టణంలోని పాత బస్టాండ్ లో ఆటో డ్రైవర్లకు వాహన చోదకులకు ట్రాఫిక్ రూల్స్ పైఅవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు.


ఈ సందర్భంగా ఆయన ట్రాఫిక్ నిబంధనలను పాటించడం వల్ల ప్రమాదాలనునివారించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించివాహనంనడపాలన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అధికలోడుతోవాహనాలు వెళ్తే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు.

ప్రజాకలం
గురువారం, జనవరి 25, 2024

# యువతలో అసహనం

దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో నిరుద్యోగం ప్రధానమైంది. దీని కారణంగానే యువతలో అసహనం అసంతృప్తి పెరిగిపోతోంది. ప్రైవేటు సెక్టార్‌లో మంచి ఆఫర్లు ఉన్నప్పటికీ దానికి సరిపడా స్కిల్స్ లేకపోవడంతో ఉద్యోగ వేటలో చాలా మంది యువత వెనకుబడుతున్నారు. ఈ మధ్య కాలంలో ఉద్యోగాలు చేయడం కంటే ఏదో బిజినెస్, వ్యాపారం పెట్టుకొని పది మందికి ఉద్యోగం కల్పించాలనే ఆలోచన ఎక్కువమందిలో కనిపిస్తోంది. ఈ కారణాలు బడ్జెట్‌పై ఎక్కువ ఫోకస్ పెట్టేలా చేస్తున్నాయి. ఎన్నికల ఏడాదిలో పెట్టే బడ్జెట్ ఎప్పుడూ పెద్ద ఇంపాక్ట్ చూపదు. కానీ మారిన పరిస్థితులు, రాజకీయ సమీకరణాల కారణంగా బడ్జెట్‌పై అంచనాలు పెరిగిపోతున్నాయి. ఉద్యోగ కల్పన, నైపుణ్యాల అభివృద్ధి, ఆంట్రెపెన్యూర్‌షిప్ ఇలాంటి వాటిపై జెడ్ జనరేషన్ భారీగా ఆశలు పెట్టుకుంది.ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉన్న సెక్టార్లపై ఈసారి తాత్కాలిక బడ్జెట్ దృష్టి పెట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. నిరుద్యోగత పెరిగిపోతున్న టైంలో వారికి సరైన దారి చూపేందుకు వీటిపై ప్రభుత్వం దృష్టి పెట్టే ఛాన్స్ ఉందని అంటున్నారు. అలాంటి సెక్టార్లకు ప్రొడెక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా చేయూత ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.ఎక్కువ మొత్తంలో ఉద్యోగాలు కల్పించే గార్మెంట్స్, జ్యూవెలరీ, హ్యాండిక్రాఫ్ట్స్ లాంటి విభాగాలకు పీఎల్ఐ స్కీమ్‌లు మరింతగా ఇంప్లిమెంట్ చేయనున్నారు. ప్రస్తుతం స్కీమ్‌లో 14 విభాగాలు ఉన్నాయి. అందులో చాలా వరకు అనుకున్న స్థాయిలో ఉద్యోగాల కల్పన చేయలేకపోతున్నాయి. అందుకే వాటిలో మార్పులు చేర్పులు ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా మహిళల ఆదాయం పెంచేందుకు పీఎల్ఐ స్కీమ్ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ స్కీమ్‌లో ఉన్న కంపెనీల్లో చాలా వరకు ఉద్యోగాల కల్పనలో విఫలమయ్యాయి. అందుకే వీటిని రివైజ్ చేసి మరికొన్ని సెక్టార్లను ఇందులో చేర్చనున్నారు. లెథర్, గార్మెంట్, జ్యూవెలరీ, హ్యాండీక్రాఫ్ట్ లాంటి భారీగా ఉద్యోగాలు అందించే విభాగాలను చేరిస్తే పథకం అసలు లక్ష్యం నెరవేరుతుందని నిపుణులు సూచిస్తున్నారు. కరోనా తర్వాత వర్క్ కల్చర్ పూర్తిగా మారిపోయింది. చాలా కంపెనీలు రిమోట్ పనికే ప్రాధాన్యత ఇస్తున్నాయి. దీన్ని దృష్టి పెట్టుకొని కూడా కొన్ని వెసులుబాటులు కల్పించాల్సి ఉంటుందని నిపుణులు, యువత ఆలోచనగా ఉంది. అదే టైంలో ఫ్రీలాన్స్ ఉద్యోగాలపైవు కూడా యువత దృష్టి పెట్టింది. దీని వల్ల కూడా ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇలాంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వగలిగితే మంచిదని అంటున్నారు. భారీగా పెరిగిపోతున్న ఇంటి కనుగోలు అంశంపై కూడా దృష్టి పెట్టాలని యువత కోరుకుంటోంది. ప్రస్తుతం ఉన్న ఫైనాన్స్ ఫొజిషన్‌లోనే ప్రభుత్వ సాయంతో ఇంటిని కొనుక్కోవాలని ఆశిస్తోంది. రియల్‌ఎస్టేస్ నుంచి కూడా కొన్ని అభ్యంతరాలు ఉన్నాయి. ఓ ప్రాజెక్టు ప్రారంభించాలంటే... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి 30కిపైగా అనుమతు కావాల్సి ఉంది. దీని కారణంగా ప్రాజెక్టు ఆలస్యమై రేట్లు పెరిగిపోతున్నాయని వారి వాదన. దీనికి ఒక సింగిల్ విండో సిస్టమ్ ఉంటే కచ్చితంగా ఇన్‌టైంలో అనుమతులు వస్తాయని చెబుతున్నారు. అందరికీ ఇళ్లు అనే కాన్సెప్టులో దీన్ని ఆలోచించి త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని యువతరం అభ్యర్థిస్తోంది. ముఖ్యంగా జనరేషన్ జెడ్‌లో ఈ బడ్జెట్‌పై భారీ అంచనాలో ఉన్నాయని ఆర్థిక విశ్లేషకులు చెబుతున్నారు. ఉద్యోగ కల్పన, విద్యాసంస్కరణలు, పన్ను రాయితీపై అంశాలపై వీళ్ల ఫోకస్ ఎక్కువగా ఉందని చెబుతున్నారు. 2000 తర్వాత పుట్టిన వారిని జెడ్ జనరేషన్ అంటారు. ఈ జెడ్ జనరేషన్ టెక్నికల్ సావీగా ఉంటారు. జీవితంపై క్లారిటీతో సమాజం పట్ల పూర్తి అవగాహనతో ఉంటారు. ప్రపంచ జనాభాలో వీళ్లదే పైచేయి. సుమారు 45 నుంచి 50 శాతం వరకు జనరేషన్ జెడ్ ఉంటారని లెక్కలు చెబుతున్నాయి. అందుకే ప్రభుత్వాలు తీసుకుంటున్న పాలసీలు వీళ్లను కూడా దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం లేఆఫ్‌ల దశ నడుస్తోంది. గతేడాది కార్పొరేట్ ఉద్యోగాల్లో భారీగాకోతలు పడ్డాయి. ఈ ఏడాది కూడా అంతకు మించి ఉంటాయన్న టాక్ నడుస్తోంది. ఇలాంటి టైంలో వాటికి అడ్డుకట్ట పడేలా ప్రభుత్వం చర్యలు ఉండాలని ఆశిస్తోందీ జనరేషన్. అందుకే బడ్జెట్‌లో అద్భుతాలు ఉండాలని కోరుకుంటున్నారు. ప్రస్తుత కాలంలో విద్య చాలా భారంగా మారిపోతోంది. ఓ దశ దాటి తర్వాత చదవాలని యువతరానికి ఉన్నప్పటికీ చదివించే స్థాయిలో పేరెంట్స్ ఉండటం లేదు. ఆర్థిక కమిట్‌మెంట్స్‌లో పై చదువులు చదవలేక ఏదో జాబ్‌లో సెటిల్ అయిపోతున్నారు. అందుకే అలాంటి వారికి వెసులుబాటు కలిగేలా విద్యారుణాలపై కరుణించాలని ఆశిస్తున్నారు. ఈసారి బడ్జెట్‌లో విద్యకు ఇచ్చే కేటాయింపులు పెంచాలని కోరుతున్నారు. విద్యాసంబంధిత వస్తుసేవలపై జీఎస్టీ స్లాబ్స్ విషయంలో కూడా కాస్త కనికరించాలని కోరుతున్నారు

# కొత్త రేషన్ కార్డులకు 'మీ సేవ' లో అప్లికేషన్లు



హైదరాబాద్, జనవరి 23 (ప్రజాకలం ప్రతినిధి): కొత్త రేషన్ కార్డులపై తెలంగాణ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా అధికారికంగా మీ సేవా పోర్టల్ ద్వారా దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉన్నతాధికారులను ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుదారుల నుంచి ఫిబ్రవరి నెలాఖరు లోగా అప్లికేషన్స్ తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగం గానే ప్రజా పాలనలో రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్న వారు ఫిబ్రవరి చివరి వారంలో మీ సేవా ద్వారా అప్లై చేయొచ్చు. అభయ హస్తం పేరుతో మొత్తం 5 గ్యారెంటీ లకు దాదాపు కోటి పది లక్షల అప్లికేషన్లు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కొత్తగా రేషన్ కార్డుల కోసం, ఇళ్ల కోసం అప్లై చేసుకున్న వారే ఉన్నారు.అర్హుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో స్క్రూటినీ చేయడం త్వరగా అయ్యే పనికాదు. దీని వల్లే రేషన్ కార్డుల కోసం అధికారికంగా మీ సేవా ద్వారా అప్లికేషన్లను స్వీకరించాలని డిసైడ్ చేశారు. కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డుల్లో పేరు లేని వారు కూడా మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని రాష్ట్ర సర్కారు చెబుతోంది. ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన అభయ హస్తం అప్లికేషన్స్ లో రేషను కార్డు, ధరణి తదితరాల కోసం అదనంగా మరో 19,92,747 అప్లికేషన్లు వచ్చాయి. రేషన్ కార్డుల కోసం నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను రూపొందించినట్లుగా తెలుస్తోంది. రాష్ట్రం లోని పేద, మధ్య తరగతి ప్రజలకు రేషన్ కార్డు అత్యంత ఉపయోగకరమైనది కావడంతో ఈ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పక్కాగా ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తోంది. ఇందులో భాగం గానే ఓ వైపు సంక్షేమ పథకాల అమలు, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలపై ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్ రెడ్డి. బోగస్ రేషన్ కార్డులను తొలగించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రేషన్ కార్డు ఉన్నవారు ఈ-కేవైసీ చేసుకోవాలని స్పష్టం. ఈ ప్రక్రియ గత 5 నెలలుగా కొనసాగుతోంది. అయితే, రేషన్ కార్డు ఈ-కేవైసీ చేసుకోవడానికి జనవరి 31 తుది గడువుగా ఉంది. అ లోపు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. రేషన్ కార్డు ఈ కేవైసీని సింపుల్ గా చేసుకోవచ్చని చెబుతున్నారు. రేషన్ డీలర్లకు వద్దకు వెళ్లి ఆధార్ నంబర్ చెప్పి.. ఆ తర్వాత వేలి ముద్రలు నమోదు చేస్తే ఈ-కేవైసీ పూర్తవుతుందని వివరిస్తున్నారు. రేషన్ కార్డు ఈ-కేవైసీ చేసుకోకుంటే వారి పేరును రేషన్ కార్డు నుంచి తొలగిస్తామని స్పష్టం చేస్తున్నారు. జనవరి 31వ తేదీ లోగా రేషన్ కార్డు, ఆధార్ నంబర్ కు లింక్ చేయాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ సూచించారు. భారత ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన స్కీమ్ ద్వారా రేషన్ బియ్యం, ఇతర సరకులు అందిస్తున్నారు.

# యాదగిరిగుట్టలో ఆధార్ కేంద్రాన్ని పునరుద్ధరించి మండల ప్రజల ఇబ్బందులను తీర్చాలి, తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా


## - పి.వై.ఎల్. జిల్లా కార్యదర్శి బేజాడి కుమార్



ఆధార్ అప్డేట్ కోసం యాదగిరిగుట్ట మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యాదగిరిగుట్టలో ఆధార్ కేంద్రం లేనందున భువనగిరికి వెళ్లాల్సి వస్తుందని,స్థానికంగా ఉన్న ఆధార్ సెంటర్ ని ఎత్తివేయడంవల్ల మండలంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. యాదగిరిగుట్టలో వెంటనే పాత ఆధార్ సెంటర్ ని పునరుద్ధరించాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి బేజాడి కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే జనాల పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. 5సంవత్సరాల లోపు పిల్లలకి వేలిముద్ర వేయకుండా ఆధార్ కార్డ్ జారీ చేశారు, ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల సందర్భంగా 5 సంవత్సరాలు దాటిన పిల్లలు వేలిముద్ర వేయాల్సి వస్తుంది, అలాగే ఆధార్ కార్డులో తప్పుగా ఉన్న వివరాలు అనగా ఆధార్ కార్డులో చిరునామా మార్చాలి, పేరులో దొర్లిన చిన్న తప్పును సవరించాలి, ఇతర డాక్యుమెంట్లలో ఉన్న విధంగా పుట్టిన తేదీ సరిచేయాలి. ఆధార్ తప్పనిసరి కాబట్టి జనాలు పనులు మానుకొని రోజూ అప్డేట్ కేంద్రాల చుట్టూ తిరగాల్సి వస్తుంది. స్థానికంగా ఆధార్ కేంద్రం లేనందున జనాలు తప్పనిసరిగా భువనగిరికి వెళ్లాల్సి వస్తుంది, అక్కడికి వెళ్లినా ఎక్కువ మంది ఉండడం వల్ల ఒక్కరోజులో పని అవ్వడం లేదు, జనాలు రోజంతా పడిగాపులుకాచి చివరికి నిరాశతో వెనక్కివెళుతున్నారు. రేషన్ కార్డు దరఖాస్తుకు ఈ నెల 31 చివరి తేదీ అవ్వడంతో రోజూ ఎంతో మంది వస్తూనే వున్నారని, సాధారణంగానైతే ఇందుకు పెద్దగా సమయం పట్టదు. అధీకృత ఆధార్ కేంద్రానికి వెళ్తే ఒక గంటలోనే అయిపోయేపని. అదే ఆన్ లైన్‌లో అయితే అంత సమయం కూడా పట్టదు. వాటి సంఖ్య తక్కువగా ఉండడంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎందుకంటే ఎక్కడికక్కడ ఆధార్ కేంద్రాలు మూత పడిపోయాయి. దీంతో ఆధార్ చేర్పులు మార్పులకు అష్టకష్టాలు పడుతున్నారు. దిక్కుతోచక తిరుగుతున్నారు. దాదాపు అన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి. కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన అభయ హస్తం పథకాలకు, ముఖ్యంగా రూ.500లకే గ్యాస్, రేషన్‌కార్డు, మహిళల ఉచిత బస్సు ప్రయాణం వంటి వాటికి ఆధార్ కార్డును తప్పని సరిచేయడంతో గత నెలరోజులుగా ఆధార్ కేంద్రాల వద్ద రద్దీ విపరీతంగా పెరిగింది. కాగా, విద్యాసంస్థల్లో ప్రవేశం పొందాలన్నా ఇది కావాల్సిందే. ఒకసారి ఆధార్ పొందినవారు అందులో వివరాలను మార్చుకునే అవకాశం ఉంది. గతంలో అన్ని మీసేవా కేంద్రాలు, అధీకృత ఆధార్ కేంద్రాల్లో కొత్త ఆధార్ కార్డుల జారీ, సవరణలకు అవకాశం ఉండేది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల మీసేవ కేంద్రాలు ఉండటంతో సవరణలు అప్పటికప్పుడే జరిగిపోయేవి. అయితే, విదేశీయులు సైతం ఆధార్ పొందుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను ఆలోచించకుండా ఏకపక్షంగా నియంత్రణ చర్యలు చేపట్టింది. ఎప్పుడో పదేండ్ల కిందట తీయించుకొన్న ఆధార్ కార్డును ప్రభుత్వ అధికారులకు సమర్పిస్తుంటే ఆన్‌లైన్‌లో చూసి ఆధార్ అప్‌డేట్ కాలేదంటూ పంపించి వేస్తున్నారు. ఆధార్‌కార్డుల్లో కుటుంబ సభ్యుల మార్పులు, చేర్పులు, ఫోన్ నెంబరు లింకేజీ, ఈకేవైసీ చేయించుకోవడం వంటివి ప్రజలకు కష్టతరంగా మారింది. రేషన్‌కార్డులో కూడా కుటుంబసభ్యులు ఈకేవైసీ చేయించుకోవాలని, చేయించుకుంటేనే వారి పేర్లు అందులో ఉంటాయని, లేనివారివి కట్ చేస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది. దానికి ఈ నెల చివరి తేదీ గడువుగా ఉందని లేదంటే కార్డు రద్దవుతుందనే ప్రచారం కూడా జరుగుతోంది. చిన్నారులకు ఎప్పుడో చిన్నప్పుడు తీసిన ఆధార్‌లో ఫొటో లు అప్‌డేట్ చేయలేదు. ఇప్పుడు కొత్తగా అప్‌డేట్ చేసినవే బస్సుల్లో చెల్లుతున్నాయి, అలాంటి వారూ ఆధార్ అప్డేట్ కోసం వస్తున్నారు, దీంతో లబ్దిదారుల రద్దీ బాగా పెరిగిపోయింది. ఉదయం తొమ్మిదిగంటలకు తెరిచే ఆధార్ కేంద్రం వద్ద ఆరుగంటల నుంచే వందలాది మంది గుమిగూడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనూ అర్ధరాత్రి ఆ కేంద్రాల వద్ద బయటే నిద్రిస్తున్నారు. ఇలా రోజంతా ఆధార్‌కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్నా ఆ సేవలందేది కొద్దిమందికి మాత్రమే. దీంతో లబ్ధిదారులు ఏమి చేయాలో తోచక అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిర్వహకులు కూడా వారికి సర్దిచెప్పేందుకు నానా తంటాలు పడుతున్నారు. అక్కడక్కడ ఆధార్ కేంద్రాల నిర్వాహకులపై దాడులకు పాల్పడుతున్న ఘటనలు కూడా రోజూ రాష్ట్రంలో ఏదో ఒక మూలన చోటుచేసుకుంటూనే ఉన్నాయి. గతంలో 1800 ఆధార్ సవరణ కేంద్రాలు ఉంటే కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అవి 700లకు కుదించుకుపోయాయి. అదీ ప్రభుత్వ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ కేంద్రాల నిర్వహణకు కేంద్రం మోకాలడ్డుతోంది. చిన్నపాటి తప్పులను కూడా భూతద్దంలో చూపుతూ ఈ కేంద్రాల అనుమతులను యూఐడీఏఐ వాటిని డీయాక్టివేట్ చేస్తోంది. ఇలా రాష్ట్రంలో ప్రతి నెలా 25-30 ఆధార్ కేంద్రాలను తొలగిస్తుండటంతో వీటి సంఖ్య నానాటికీ తగ్గుతోంది. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ సవరణలకు అందుబాటులో ఉన్న కేంద్రాలు 350లోపే.. వీటిలో దాదాపు 150 వరకు జీహెచ్ఎంసీ పరిధిలోనే ఉన్నాయి. ప్రజల సౌకర్యార్థం పోస్టాఫీసులు, బ్యాంకులు, ప్రభుత్వ బడుల్లో కొన్ని ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేశారని చెబుతున్నా ఎక్కడా అవి పని చేస్తున్న దాఖలాలు లేవు. నెట్‌వర్క్, సర్వర్ సమస్యలంటూ రోజుకు నాలుగైదు కంటే ఎక్కువ దరఖాస్తులు తీసుకోవడం లేదు. కాబట్టి జనాల సమస్య తీర్చడం కోసం వెంటనే ఆధార్ కేంద్రాల సంఖ్యను పెంచాలని,యాదగిరిగుట్టలో పాత ఆధార్ సెంటర్ తిరిగి ప్రారంభించి, కొత్తవి కూడా ఏర్పాటు చేయాలని, గ్రామాల నుండి ప్రజలు మండల కేంద్రానికి రాకుండా ఏ ఊరికి ఆ ఊరిలోనే ఆధార్ అప్డేట్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. గ్రామానికి చెందిన పోస్ట్ మాన్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బందితో ఈ ప్రక్రియను నిర్వహించాలని , ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే 10సంవత్సరాల తరువాత అవకాశం కల్పిస్తున్న ఈ కొత్తరేషన్ కార్డుల దరఖాస్తు స్వీకరణ చివరి తేదీని పొడిగించాలని, అలా చేయడం వల్ల కొత్త ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ప్రక్రియ ఎలాంటి గందరగోళం లేకుండా సజావుగా నడుస్తుందని, అర్హులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటారు కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి నరేష్, బి మల్లయ్య, ఏ వెంకటేష్, అంజయ్య ,రాములు తదితరులు పాల్గొన్నారు

# యాసంగి పంట పొలాలకు తాగునీటిని విడుదల

## - రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాలయ శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ




సిద్దిపేట / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి జనవరి 24.

సిద్దిపేట జిల్లా రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుండి ఏసంగి పంటకాలానికి సాగునీటిని విడుదల చేసిన రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రంగనాయక సాగర్ కింద ఒక లక్ష పది వేల ఎకరాల సాగు భూమి ఉంది. రంగనాయక సాగర్ లో మూడు టీఎంసీ పూర్తి నిలువ సామర్థ్యానికి తాను 2.4 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణం పూర్తైంది. బుధవారం రోజు రంగనాయక సాగర్ ఎడమ కాలువ ద్వారా 70 వేల ఎకరాలకు, కుడికాలువ ద్వారా 40 వేల ఎకరాలకు సాగునీరు వదిలాను. ఎడమ కాలువ ద్వారా సిద్దిపేట జిల్లాలోని చిన్నకోడూరు, సిద్దిపేట రూరల్, నారాయణరావుపేట, సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట, ముస్తాబాద్, తంగళ్ళపల్లి మండలాలకు, కుడికాల ద్వారా సిద్దిపేట అర్బన్, నంగునూరు మండలాలలోని చెక్ డ్యామ్ లు, చెరువులకు సాగునీరు విడుదల చేశాము. రైతులకు ఊరట కలిగించే విషయము. కొంత ఆలస్యమైనా రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని నీటిని విడుదల చేయడం జరిగింది. దీనివలన రైతులు ఏసంగి పంటను కొనసాగించే అవకాశం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్, ఇరిగేషన్ ఇఎన్సీ హరీరామ్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# అయోధ్య మీరు వెళ్లొద్దు..

మొదటి పేజీ తరువాయి...

రామ్ లల్లాకు పట్టాభిషేకం తర్వాత, ప్రతి ఒక్కరూ భవ్యరాముడిని చూసేందుకు తహతహలాడుతున్నారు. దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు అయోధ్యకు చేరుకుంటున్నారు.

**మార్చిలో రాంలల్లాను చూసేందుకు**

జనవరి 22న అయోధ్యలోని రామాలయంలో రాంలల్లా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. దీనికి సంబంధించి కేబినెట్ సమావేశంలో మంత్రివర్గం ధన్యవాద తీర్మానాన్ని ఆమోదించింది. ఈ మేరకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కేబినెట్‌లో ప్రతిపాదించారు. కేబినెట్ మీటింగ్‌లో, రామ మందిర ప్రారంభోత్సవానికి సంబంధించి, ప్రజలకు ఏమి సందేశం పంపారు అని మంత్రులను పిఎం మోదీ అడిగారు. అప్పుడు మంత్రులందరూ ప్రజలకు తమ అభిప్రాయాన్ని తెలిపారు. దీని తరువాత, రద్దీ కారణంగా ఫిబ్రవరి వరకు రాంలల్లా దర్శనం కోసం అయోధ్యకు వెళ్లకుండా ఉండాలని, ప్రోటోకాల్ కారణంగా, సాధారణ భక్తులకు దర్శనంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు క్యాబినెట్ మంత్రులందరినీ పీఎం మోదీ కోరారు. మంత్రులందరూ మార్చి నెలలో రామాలయాన్ని సందర్శించనున్నారు. బుధవారం ( జనవరి 24) కూడా రామ మందిరం వద్ద భారీ రద్దీ కొనసాగింది. దీంతో దర్శనానికి వేచి ఉండాలని పోలీసులు భక్తులను కోరారు.మంగళవారం ( జనవరి 23) నాడు స్వామి వారిని దాదాపు ఐదు లక్షల మంది భక్తులు దర్శించుకున్నారు. బాల రామున్ని చూసేందుకు ప్రజలు తీవ్రమైన చలిని సైతం లెక్కచేయడం లేదు.ఉదయం నుంచే వేల సంఖ్యలో భక్తులు రాముడి దర్శనం కోసం తరలివస్తున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. కిలోమీటర్ల మేర క్యూలు దర్శనమిస్తున్నాయి. ప్రతి రోజూ సుమారు లక్ష మంది శ్రీరాముడిని దర్శించుకోనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయంలో రద్దీని అదుపు చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లను ఏర్పాటు చేసి స్వామివారి దర్శనానికి అనుమతిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, ఎస్ఎస్‌బీ సహా దాదాపు 8,000 మంది భద్రతా సిబ్బంది ఆలయం వద్ద మోహరించినట్లు అయోధ్య ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం ఆలయంలో రద్దీ ఎక్కువగా ఉన్నట్లు ఆయన తెలిపారు. భక్తులు బాలరాముడి దర్శనం కోసం తొందరపడాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు రెండు వారాల తర్వాత తమ ప్రయాణాన్ని షెడ్యూల్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# విద్యుత్ షాక్ కి బలి అయిన లైన్మెన్

## 11, కె.వి తగిలి మరణించిన లైన్ మెన్ సీనయ్య



సైదాపురం జనవరి 24(ప్రజా కలం) ప్రతినిధి ఉమ్మడి నెల్లూరు జిల్లా సైదాపురం మండలం వేమలచెడు సమీపంలో విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి విద్యుత్ లైన్ మరమ్మత్తులు చేస్తుండగా జరిగిన ఘటన... సైదాపురం మండలం చెందిన(35) సీనయ్య గుర్తింపు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్న సైదాపురం పోలీసులు :సైదాపురం మండలం వేముల చేడు గ్రామంలో రైతులా పంట పొలాల్లో లైన్ మాన్ ట్రాన్స్ఫారం మరమ్మత్తులు చేస్తూ ఉండగా ట్రాన్స్ఫారం పైన 11 కే వైరు ఉండడంతో అతను చూసుకోకుండా చెయ్యి పైకి లేపడంతో ఆ వ్యక్తి ఒక చెయ్యి ఆ 11 కే వైర్ కి తగిలి అతను అక్కడక్కడ పడిపోవడంతో అక్కడున్న స్థానికులు సైదాపురం లో నీ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించి తెలియజేశారు.

మృతి చెందిన వ్యక్తి సీనయ్య అతని వయసు 40 సంవత్సరాలు సైదాపురంలోని నివాసం ఉంటూ విద్యుత్ శాఖలో లైన్మెన్ గా విధులు నిర్వర్తిస్తున్నట్టు తెలియజేశారు సైదాపురం మండల పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు

# బాలికలకు, చట్టాల,పట్ల అవగాహన కల్పిస్తున్న

## కేజే ప్రకృతి కుమార్ ట్రైనింగ్ డిఎస్పిలిసింధు ప్రియా

సులూరుపేట జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి):

జాతీయ బాలికల దినోత్సవం ,, మరియు అంతర్జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా,, సుళ్లు రుపేట,, కోర్ట్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,, కేజేప్రకృతికుమార్ ,మరియు ట్రైనింగ్, డిఎస్పీ సింధు ప్రియ ,సుళ్లు రుపేట బాలికల గురుకుల పాఠశాల నందు ,, బాలికలకు చట్టాల పట్ల అవగాహన కల్పిస్తూ ... న్యాయపరమైన టువంటి సదస్సునునిర్వహించినారు..... బాలికలలో.మనో ధైర్యాన్ని,,ఆత్మ.విశ్వాసాన్ని పెంపొందించే విధంగా. ..అమూల్య సందేశాన్ని అందించారు. ప్రతి ఒక్కరు కూడా ,,చట్టాల పైన,, అవగాహన పెంచుకోవాలని ,, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,,ప్రకృతి కుమార్ గారు ట్రైనీ,,డిఎస్పి సింధుప్రియాతెలియచేశారు.







# మాకు న్యాయం చేయండి

## అంటున్నకంటైనర్ఉద్యోగులు

## సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డిని

## కలిసికంటైనర్ఉద్యోగులు

ఉమ్మడి నెల్లూరు జిల్లా,కృష్ణపట్నం జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి):

కృష్ణపట్నం పోర్ట్ కంటైనర్ టెర్మినల్ ను కాపాడండి సోమిరెడ్డితో కంటైనర్ టెర్మినల్ ఉద్యోగులు అల్లీపురంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కలసి వినతిపత్రం సమర్పణకంటైనర్ టెర్మినల్ ను కృష్ణపట్నం పోర్టు నుంచి అదానీ కంపెనీ చెన్నైకి తరలిస్తోందని, ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది జీవనోపాధి కోల్పోతామని ఆవేదన

# అధికారుల నిర్లక్ష్యంతో ఆధార్ సెంటర్ మూసివేత

## ఆవేదన వ్యక్తం చేస్తున్నబిజెపి పార్టీ అధ్యక్షుడువల్లిప్రసాద్

వాకాడు జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి):

తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గ వాకాడు మండలంలో ఆధార్ సెంటర్ ఓపెన్ చేయండి బిజెపి బిజెపి అధ్యక్షుడు వల్లి ప్రసాద్ వాకాడు మండలంలో గత రెండు నెలలుగా ఆధార్ సెంటర్ మూసివేయడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్న ఆధార్ సెంటర్ ఎందుకు తీయలేదని వాకాడు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు వల్లి ప్రసాద్ అన్నారు అధికారులు ఇప్పటికైనా స్పందించి వాకాడు సచివాలయంలో ఆధార్ సెంటర్ పునర్ ప్రారంభించాలని ఆయన కోరారు ప్రజల ఇబ్బందులను అధికారులు దృష్టిలో ఉంచుకొని తొందరగా ఆధార్ సెంటర్లు పనిచేసే విధంగా చేయాలని వల్లి ప్రసాద్ అన్నారు



# దర్జాగా అధనపు అంతస్తు

## అండగా టౌన్ ప్లానింగ్ శాఖ

గోపాలపట్నం జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి):

మహా విశాఖ జోన్ 8 కార్యలయం పరిధి 90 వ వార్డులో అనుమతి లేని అధనపు అంతస్తు తెల్ల రంగుతో వెలిగిపోతుంది. ఈ నిర్మాణానికి జోన్ 8 ప్లానింగ్ శాఖ అధికారులు కొమ్ము కాయడంతో సదరు బిల్డర్ కు కాసుల వర్షం కురిపించడమే కాకుండా ప్లానింగ్ శాఖ జేబులు కూడా ఫుల్లుగా నిండినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నిర్మాణంపై అనేక అరోపణలు వినిపిస్తున్నా కూడా సంబందింత జోన్ 8 టౌన్ ప్లానింగ్ అధికారి మొద్దు నిద్రలో ఉండటం కొసమెరుపు. ఇప్పటికైనా మహా కమిషనర్ ఈ నిర్మాణంపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



# కొత్తగా వివాహం చేసుకునే వారికి ప్రభుత్వం షాక్

విజయవాడ, జనవరి 24: ఏపీలో కొత్తగా వివాహం చేసుకునే వారికి ప్రభుత్వం షాక్ ఇచ్చింది. వివాహాల నమోదుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజులను ప్రభుత్వం భారీగా పెంచింది. వివాహ రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200 ఉండగా.. దానిని ఇప్పుడు రూ.500కు పెంచారు. దంపతుల అభ్యర్థనతో కార్యాలయం బయట జరిగే వివాహ వేదిక దగ్గరకు సబ్ రిజిస్ట్రార్ వస్తే.. ఇప్పటివరకు ఉన్న రూ.210 ఫీజును రూ. 5 వేలకు పెంచారు. వివాహాల రికార్డు పరిశీలనకు రూపాయి గా ఉన్న ఫీజును రూ.100కు పెంచారు. సెలవు రోజుల్లో వివాహాల నమోదుకు రూ.5 వేలకు పెంచారు.1955 హిందూ వివాహ రిజిస్ట్రేషన్ చట్టానికి సంబంధించి 1965 మార్చిలో జారీచేసిన ఫీజులను.. ఇటీవల సవరించిన వైసీపీ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. ఫీజుల విషయంలో కఠినంగా వ్యవహరించిన సర్కార్.. వివాహ రిజిస్ట్రేషన్ ను మరింత సులభతరం చేయనుంది. ఆన్ లైన్ నమోదు ప్రక్రియను అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటికే ప్రయోగాత్మకంగా ఆన్ లైన్ వివాహ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. త్వరలో పూర్తిస్థాయిలో ఈ విధానం అందుబాటులోకి రానుంది. ఇప్పటివరకు సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో మాన్యువల్ విధానంలో వివాహాల నమోదు ప్రక్రియ జరిగేది.

## నగర మేయర్,, పొట్లూరు స్రవంతి ఆధ్వర్యంలో

# అభివృద్ధి, పనులకు శంకుస్థాపన





నెల్లూరు జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి):

ప్రతినిధి నెల్లూరు రూరల్ పరిధిలో వావిలేటుపాడులో అభివృద్ధి పనులకు ఎంపీ ఆదాల శంకుస్థాపనలి ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రైన్స్ నిర్మాణా పనులకు ఎంపీ శంకుస్థాపన నగర మేయర్ పొట్లూరు స్రవంతి ఆధ్వర్యంలో కార్యక్రమం కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి, ఏయంసీ చైర్మన్ ఎంపీ ఆదాలకు ఘనసాగుతున్న పలికిన స్థానిక వైఎస్ఆర్సిపి శ్రేణులు నెల్లూరు రూరల్ 12వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో బుధవారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 12వ డివిజన్లోని వావ్లేటిపాడు ఎస్టి కాలనీలో నెల్లూరు నగరం మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి, యంపీపీ బూడిద విజయకుమార్, ఏయంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, క్లస్టర్ -1 అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, పొట్లూరు జయవర్ధన్, మాజీ ఏయంసీ చైర్మన్ ఎంబెటి ఏసునాయుడు,

కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్, రాష్ట్ర వైస్సార్సీపీ బీసీ విభాగం కార్యదర్శి సీహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా వైస్సార్సీపీ యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర యూత్ అధికార ప్రతినిధి జీవీ ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, లేబురూ పరమేశ్వరరెడ్డి, యాకసిరి శరత్ చంద్ర, కువ్వాకొలు బాబ్జి యాదవ్, ఐరెడ్డి సుబ్బారెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, బోయిల్ల ఆది రెడ్డి, సిహెచ్ సూరిబాబు, స్వర్ణ జీవన్ ప్రసాద్, షేక్ మహమ్మద్ వలి, వై శ్రీనివాసులురెడ్డి, ఓ మురళీరెడ్డి హానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరైనారు.




# బేటీ బచావో బేటీ పడావో

## బెహరా లో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

విశాఖ, నరవ, జనవరి 24, (ప్రజా కలం)


విద్య, ఆరోగ్యం, ఉద్యోగాల్లో సమాన అవకాశాల కోసం మాత్రమే కాకుండా బాలిలక హక్కుల గురించి అవగాహనను పెంపొందించడం, బాల్య వివాహాలు, వివక్ష, బాలికలపై హింస వంటి సమస్యలపై పరిష్కరించేందుకు ప్రతీ బాలిక ధైర్యంగా ముందుకు నడవాలని అప్పుడే బాలికలపై వివక్ష తగ్గే అవకాశాలు ఉంటాయని బెహరా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సుకన్య అన్నారు.

బెహరా కళాశాలల ఎండీ డా. బెహరా చైతన్య ఆదేశాలమేరకు కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కామేశ్వర్ కుమార్, కే. కామేశ్వర రావు అధ్వర్యంలో కళాశాలలొ జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించడానికి, అలాగే వారి హక్కుల కోసం పోరాడటానికి ప్రోత్సహించేలా 2008 నుంచి భారత ప్రభుత్వం, మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, 2015 జనవరి 22న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన బేటీ బచావో బేటీ పడావో పథకం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏటా జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆమే గుర్తు చేసారు. జాతీయ బాలికా దినోత్సవం ద్వారా ప్రతి ఆడపిల్లకు సమానత్వం, గౌరవాన్ని కల్పించే విషయాన్ని అందరికీ తెలిసేలా కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కీర్తి, ధన లక్ష్మి, హేమ, రాజ్యలక్ష్మి, దివ్య, వసంత, శివ కుమారి, లిజి, వైష్ణవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎం జగన్ తోనే ఎపి అభివృద్ధి

విశాఖ, గోపాలపట్నం, జనవరి 24, (ప్రజా కలం).. 92 వ వార్డు బంట కాలనీలో పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్, జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు గారి చేతుల మీదుగా సుమారు 25 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, కాలువ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే అదీప్, బెహరా భాస్కరరావు లను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి జగన్ మోహన్ తోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో ఎ.ఇ. ప్రజ్ఞాత్, డి.ఇ. విజయ్ కుమార్, 92 వ వార్డు అధ్యక్షులు జి అప్పలస్వామి నాయుడు, కంచిపాటి జగదీష్, జావాన శంకర్రావు, షేక్ వల్లి, బోని బాబ్జి, ఆర్పి రమణమ్మ, రాజులమ్మ, సింహాచలం, రాము, వర్క్ ఇన్స్పెక్టర్ రవిరాజు, సచివాలయం సిబ్బంది, వాలంటరీలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

92 లో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే,బెహరా.



# ఎమ్మెల్యే అదీప్ కు కొమ్ము కాస్తున్న అధికారులు.

విశాఖ పెందుర్తి, జనవరి 24, ( ప్రజా కలం).. జెర్రిపోతుల పాలెం భూముల మీద చర్యలు తీసుకోకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని మాజీ మంత్రి, పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇంచార్జి బండారు సత్యనారాయణ మూర్తి అధికారులు ని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం ఉదయం ఆయన విశాఖ జిల్లా, పెందుర్తి మండలంలోని జెర్రిపోతుల పాలెం లో తెదేపా, జనసేన చేపట్టిన నిరసన దీక్షకు ఆయన మద్దతు పలికారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 14 ఎకరాలు ఈ చుట్టుపక్కల ప్రభుత్వ భూములు వైసీపీ నేతలు, ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేసారని ఆయన ఆరోపించారు. వచ్చేది తెదేపా, జనసేన ప్రభుత్వమే అని అప్పుడు అన్ని స్వాధీనం చేసుకుని వైసీపీ కి సహకరిస్తున్న అధికారులు పై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచి మడక అప్పలరాజు, మహిళ అధ్యక్షురాలు మడక పార్వతి, జనసేన నేత గళ్ళ శ్రీనివాసరావు, గంతకోరు శివ, మాజీ సర్పంచి లు మహిళలు రైతులు, నాయకులు పాల్గొన్నారు.



## పోచమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి పిసిసి క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి/ దొంతికుంట/ జనవరి 24/ ప్రజాకలం న్యూస్ : పోచమ్మ పండుగ వేడుకల్లో నాయకులు మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి పిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆదేశాల దొంతికుంట తండా ఎంపీటీసీ విజయలక్ష్మి రాజు నాయక్ ఆహ్వానం.మేరకు పోచమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్నా మండల్ కాంగ్రెస్ నాయకులు.జిల్లా వికలాంగుల కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు గంజాయి రమేష్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మున్నూరు జయశంకర్, మరియు యాదయ్య, అజీమ్,నవీన్ రెడ్డి, రమేష్, చెన్నయ్య, రాజేష్, రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల రవికి ఘనంగా నివాళులర్పించిన టిడిపి నాయకులు



మధిర జనవరి 24( ప్రజా కలం న్యూస్ ) తెలుగుదేశం పార్టీ నాయకుడు, ఉమ్మడి తెలుగు రాష్ట్రం మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 19 వ వర్ధంతి కార్యక్రమం, టిడిపి సీనియర్ నాయకుడు దేవభక్తుని వెంకట్ నిర్వహణలో ఈరోజు మధిర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, మధిర పట్టణ టిడిపి కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు లు స్వర్గీయ పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ, తన చివరి క్షణం వరకు ప్రజాసేవలో వుంటూ రాయలసీమ ప్రాంతంలో వేలాదిమంది పేదవారికి సామూహిక వివాహాలు జరిపించిన గొప్ప నాయకుడని, చివరకు పార్టీ సమావేశానికి వస్తుండగా జిల్లా పార్టీ కార్యాలయంలోనే పరిటాల రవిని అమానుషంగా పొట్టనపెట్టుకున్నారని గుర్తుచేసుకున్నారు. పరిటాల రవీంద్ర ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఆయన సతీమణి సునీత, కుమారుడు పరిటాల శ్రీరామ్ ప్రజల మధ్యనేవుంటూ, అనంతపురం జిల్లాలో టిడిపి ని బలోపేతం దిశలో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త పరిటాల సేవాభావాన్ని, పార్టీ పట్ల ఆయనకున్న అంకిత భావాన్ని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరవల్లి కోటేశ్వరరావు, పత్తిపాటి కృష్ణారావు, నాగులంచ శ్రీనివాసరావు, చావా రాము, వనమా ప్రసాద్, వడ్లమూడి సాయి, రఘు, చట్టు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని పరిటాల రవీంద్రకు పుష్పాంజలి ఘటించారు.


## సమాచార హక్కు వికాస సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి టౌన్ / జనవరి 24/ ప్రజా కలం న్యూస్: బుధవారం సముచిత కలెక్టర్ సమూహిక సముదాయ భవనంలో డి ఆర్ డి ఎ.కార్యాలయంలో అప్పిలెట్ అధికారి నర్సింహుల సమాచార అధికారి రసిద్ లచేతులమీదుగా సమాచార హక్కు వికాస సమితి వనపర్తి జిల్లా అధ్యక్షులుబాలరాజు ఆధ్వర్యంలో ఎస్ హెచ్ వి ఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షలు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై సమాచార హక్కు చట్టం ద్వారా న్యాయ పరమైన పరిష్కారం చేయడానికి అడిగిన సమాచారాన్ని ఇస్తే ప్రజల సమస్యలు త్వరగా పరిస్కరించుటకు విలుపడుతుందని కోరగా డి ఆర్ డి ఎ.నర్సింహ్మ ప్రజల సమస్య పరిస్కరించి మేలు చేస్తాం అంటే కోరిన సమాచారని తప్పకుండ ఇస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాసామోని బాలరాజు, ఉపాధ్యక్షుడు పులిజాల బాలరాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి మొల్గర చంద్రకుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి గద్వాల ఆంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సమీర్ వెంకటరమణ, వై భాస్కర్ తదితరులు పాల్గొన్నారు....

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవము

మధిర జనవరి 24( ప్రజా కలం న్యూస్ ) మధిర -1సెక్టార్ మధిర ఎస్సీ కాలనీ హాస్టల్ నందు అంగన్వాడి సూపర్వైజర్ కే జ్యోతి కుమారి గారి. ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా బాలికలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని. మన సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అవగాహన కల్పించారు. బాలిక అన్ని రంగాల్లో ముందుకు వెళ్లే విధంగా ప్రతి తల్లి



సమాజం ప్రోత్సహించాలి కడుపులో అమ్మాయి అని తెలవగానే స్కాన్ చేసిన కడుపులోనే చిదిమేసే ఆలోచనలు రాకుండా అబ్బాయి అమ్మాయి సమానమని అనుకొని కాపాడాలి,21 సంవత్సరాలు రాకుండానే అమ్మాయిలకు వివాహం చేయరాదని చదువుకోవాలి ఒక స్థాయికి వచ్చాకే వివాహం చేసుకోవాల్సిందిగా తల్లులకి బాలికలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ అంగన్వాడి టీచర్స్, అంగన్వాడి ఆయాలు, పాల్గొనడం జరిగింది.

## గామపంచాయల అభివృద్ధిలో సర్పంచులే కీలకం

### - కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

వెంట్ పల్లి, జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి) :గ్రామపంచాయల అభివృద్ధిలో సర్పంచులే కీలకమని వారికి అధిక నిధులు ఇచ్చి టిఆర్ఎస్ నేతృత్వంలోని కేసీఆర్ ప్రభుత్వం గౌరవించిందని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ కుమార్ అన్నారు.మెట్టుపల్లి ఆర్.బి ఫంక్షన్ హాల్లో కోరుట్ల నియోజకవర్గ సర్పంచుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో అత్యధిక విధులు సర్పంచ్ లకు కేటాయించిందని, అది తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి కారణమని కెసిఆర్ వల్లే అని తెలిపారు.పల్లెలపై ప్రత్యేక దృష్టితో గౌరవ వేతనాలతో సహా గౌరవాన్ని ఇచ్చిందని అన్నారు.

ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సర్పంచ్ లకు గౌరవం ఇచ్చిందని ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులు అత్యధికంగా కేటాయించిందని 60 ఏళ్ల పరిపాలనలో లేని అభివృద్ధి తొమ్మిదిన్నర సంవత్సరంలో జరిగిందని ఇప్పుడు ట్రాక్టర్లు లేని గ్రామపంచాయతీ లేదని అన్నారు. అధికారం ఉన్న లేకున్న నియోజకవర్గం అభివృద్ధి కొరకు పాటుపడతారని ఇన్ని రోజులు నా గెలుపుకు సహకరించిన మీ అందరికి కృతజ్ఞతలు తెలిపారు. మరోసారి మీ గెలుపుకు ముందుండి గెలిపిస్తానని మీ సహకారం ఎల్లవేళలా కావాలని, తన సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. అనంతరం సర్పంచులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వార్డులను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి

### - కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి, జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి) :అన్ని వార్డులను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు జరుగుతుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం చైర్ పర్సన్ రాణవేణి సుజాత సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడారు. వార్డ్ కౌన్సిలర్ యమ రాజయ్య మాట్లాడుతూ తమ వార్డులో స్మశాన వాటిక లో బోరు రిపేరు, (కరెంట్) హై టెన్షన్ వైర్లు షిఫ్ట్ చేయాలని కోరారు. వార్డు కౌన్సిలర్ చెట్లపల్లి మీనా మాట్లాడుతూ వార్డ్ లో పెద్ద డ్రైనేజీ పనులు, కొత్త పెన్షన్లు ఇప్పించుటకు, మున్సిపల్ కి 10 కోట్ల నిధులు మంజూరు అయినందున వాటితో కొత్త రోడ్లు ప్రారంభించాలని, వెల్లుల్ల రోడ్డు లో హిందూ స్మశాన వాటికలో కరెంటు సరిగ్గా రావడం లేదని అన్నారు. వార్డ్ కౌన్సిలర్ అంగడి పురుషోత్తం మాట్లాడుతూ తమ వార్డులో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు తమ విధులకు సక్రమంగా నిర్వహించడం లేదని, వార్డ్ కౌన్సిలర్ బంగారు కళ్ళ కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అదనపు క్లాస్ రూములు, మూత్రశాలలు నిర్మించాలని కోరారు.

కౌన్సిలర్ల సమస్యలను చైర్ పర్సన్, ఎమ్మెల్యే పరిశీలించి పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ప్రవేశపెట్టిన అన్ని అంశాలను, ఆమోదించారు.ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, చైర్ పర్సన్ శ్రీమతి రాణవేణి సుజాత అధ్యక్షతన కౌన్సిల్ ప్రవేశపెట్టిన అన్ని అంశాలకు వైస్ చైర్మన్ తో సహా కౌన్సిల్ సభ్యులందరూ ఆమోదించారు. మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వాటర్ గ్రిడ్ డిఇ, విద్య శాఖ డిపార్ట్మెంట్, విద్యుత్ శాఖ డిపార్ట్మెంట్, ఇతర ఉన్నత అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వెంటే మున్సిపల్ కౌన్సిలర్లు

### - బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోయిన్పల్లి చంద్రశేఖర రావు



వెంట్ పల్లి, జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి) :పట్టణంలోని,ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర రావు అధ్యక్షతన బుధవారం మున్సిపల్ కౌన్సిలర్ తో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆశీస్సులతో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కే తమ మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. వారి తో పాటు మెటపల్లి మున్సిపల్ చైర్మన్ రాణవేణి సుజాత కే కౌన్సిల్ అందరు ఏక పక్షంగా మద్దతు ఇస్తున్నామని అన్నారు. చైర్మన్ రానావేని సుజాత సత్య నారాయణ మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ వెంటే ఉన్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సహకారంతో గెలిచి ఇప్పుడున్న ఎమ్మెల్యే సహకారంతో పట్టణంలోని అన్ని వార్డులు అభివృద్ధి చేసుకుంటామని పార్టీపై గెలిచి బయటకు వెళ్లిన వారు ఎవరు ఏమి మాట్లాడినా నమ్మవద్దన్నారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు మాట్లాడు తూ ఎమ్మెల్యే వెంటే ఉన్నామని అపోహలకు ప్రజలు నమ్మవ ద్దని మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర రావు కు మద్దతుగా ఉన్నామని ప్రజలు ఎటువంటి అపోలకు నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు కౌన్సిలర్సు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందిన మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

### - శ్రీ ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్

వనపర్తి జిల్లా ప్రతినిధి/ క్రిష్ణగిరి / జనవరి 24/ ప్రజా కలం న్యూస్ : వనపర్తి జిల్లా కిష్టగిరి గ్రామానికి చెందిన పెద్ద ముక్కుల నరేష్ ఆకస్మాతుగా గుండె పోటుతో మరణం చెందగా ఇట్టి విషయాన్ని ఎన్ టి ఆర్ - ఫాన్స్ అసోసియేషన్ వనపర్తి టౌన్ ప్రెసిడెంట్ శ్రీ రాములుమన వనపర్తి జిల్లా యువజన నాయకుడు శ్రీ ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ కి తెలియపరిచారు. ఆయన వెంటనే స్పందించిన సాయి యాదవ్ అన్న 10,000/- పది వేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.అలాగే మృతిని పిల్లల పై చదువులకు తన వంతు సహాయం చేస్తానన్నారుఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ వెంట ఎన్ టి ఆర్ ఫ్యాన్సు, అభిమానులు, మృతుని కుటుంబ సభ్యులు, యువకులు అందరూ పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ జోడో న్యాయ యాత్ర పై దాడిని ఖండిస్తున్నాం

### - దేవన్న యాదవ్ వనపర్తి సోషల్ మీడియా కన్వీనర్


వనపర్తి జిల్లా ప్రతినిధి / వనపర్తి టౌన్/ జనవరి 24/ ప్రజా కలం న్యూస్ : రాహుల్ గాంధీ అస్సాం సోనితపుర్ జిల్లాలోని, జోడోయాత్రలో బిజెపి గుండాల తీరు అప్రజస్వామికం అని, ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని వనపర్తి కాంగ్రెస్ పార్టీ సోషల్. మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్ అన్నారు. బుధవారం జర్నలిస్టు జిల్లా ప్రతినిధి తో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ ప్రజల మనసును గెలుచుకున్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో న్యాయ యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన చూసి, బిజెపి నేతలు తట్టుకోలేకపోతున్నారని దేవన్న యాదవ్ తీవ్రంగా విమర్శించారు. రాహుల్ గాంధీ పై బిజెపి గుండాల తీరును తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీ భారతదేశాన్ని ఒక తాటి మీదకు తీసుకురావడానికి భారత్ న్యాయ జోడోయాత్ర ద్వారా, ప్రజల దగ్గరికి వెళ్తూ, భారతదేశంలోని ప్రతి ప్రాంతం యొక్క



సమస్యలు తెలుసుకుంటూ, అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకకొని వారి సమస్యలపై తన గళం విప్పుతున్న రాహుల్ గాంధీకిపై గుండాయిజం చేయడాన్ని చర్య అభివర్ణించారు. భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో జైలు జీవితం గడిపిన చరిత్ర రాహుల్ గాంధీ తాత జవహర్ లాల్ నెహ్రూ కే ఉందని, దేశానికి స్వాతంత్రం తెచ్చిన, మన తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత గాంధీల కుటుంబం ఇచ్చిన త్యాగాలు మానవతా దృక్పథ%శీ% అని అన్నారు.ప్రతి ఏడాది 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి 2014 లో ప్రధానమంత్రి అయిన మోది, గత పది ఏళ్ల నుండి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో తెలపాలని దేవన్న యాదవ్ డిమాండ్ చేశారు. సాధారణ మనిషి బ్రతకడానికి వీలు లేకుండా, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం, నిత్యవసరాల ధరలు పెంచడం, జిఎస్టి ద్వారా సామాన్యుడి నడ్డి విరిచింది బిజెపి ప్రభుత్వం అని అన్నారు. రాహుల్ గాంధీ భారత దేశ సంపదను, ఆదాని,, అంబానీ లాంటి పెద్ద పారిశ్రామికవేత్తలకు దోచి పెట్టడాన్ని ప్రశ్నించినందుకు, బిజెపి నాయకులు బిజెపి నాయకులు ఓర్వలేక దాడులు చేస్తున్నారని దేవన్న యాదవ్ మండిపడ్డారు. ఇప్పటికైనా బిజెపి పార్టీకి చిత్తశుద్ధి ఉంటే, దానికి కారకులైన వారిని గుర్తించి, ఇలాంటి ఘటనలు పునరువృతం కాకుండా, కఠిన చర్యలు తీసుకోవాలని వనపర్తి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్ డిమాండ్ చేశారు...

## ప్రాథమిక పాఠశాలలో నోటుబుక్కులు పంపిణీ చేసిన గుగ్గిళ్ళ దివ్యమూర్తి

పాలేరు జనవరి 24(ప్రజా కలం న్యూస్) నేలకొండపల్లి మండల పరిధిలోని బుధవారం కొత్తకొత్తూరు గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో బుధవారం నాడు ఒక చేయూత కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చేయూత పంపిణీ




కార్యక్రమం అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమాన సంఘం వారు నిర్వహించారు. అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. సర్పంచ్ చేతుల మీదుగా వార్డ్ మెంబర్ చేతుల గుగ్గిళ్ళ దివ్యమూర్తి చేతుల మీదుగా కమిటీ చేతుల మీదుగా మీదగా ఈ పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి , మాట్లాడుతూ తాను ఎంతో కష్టపడి చదివి అపరమేధావి స్థాయికి ఎదిగానని విద్యార్థులకు తెలియజేసినారు. విద్యార్థులు కూడా విద్య విలువ తెలుసుకోవాలని చెప్పారు జాతీయ కమిటీ అధ్యక్షులు, ఇతర కమిటీ సభ్యులు మాట్లాడుతూ విద్య వలన ఎంతో ఎత్తుకు ఎదగవచ్చని చదువు యొక్క గొప్పతనాన్ని తెలియజేసినారు. విద్య అభివృద్ధి మా సంఘం యొక్క ధ్యేయం అని తెలియజేసినారు తదనంతరం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు తన్నీరు లక్ష్మి మరియు కమిటీ సభ్యులు పాఠశాల విద్యార్థులు గుగ్గిళ్ళ దివ్యమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు సిద్దెల గురునాథం, ఉపాధ్యక్షులు పంబ సూర్యనారాయణ,ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞాన రత్నం, కోశాధికారి బొడ్డు బాబురావు సంయుక్త కార్యదర్శి బొమ్మ సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి సిద్దెల అజిత్, గౌరవ సలహాదారులు దుడ్డెల సంజయ్, పసుమర్తి గురునాథం, కొమ్ము సద్గున్, కొత్తకొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, వార్డుమెంబర్ బొల్లగాని రామారావు అంతర్జాతీయ నంది అవార్డు గ్రహీత అనాసాగరం మాజీ సర్పంచ్ చిలక బత్తిన వీరబాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమాన సంఘంలో చేరాలనుకునేవారు 8187884699 నెంబర్ను సంప్రదించండి అని అన్నారు.

ప్రజాకలం ◆ నిజామాబాద్ ◆ గురువారం, జనవరి 25, 2024



# రోడ్డు భద్రత.. మనందరి బాధ్యత

## - ఎల్లారెడ్డి ఎస్ఐ సిహెచ్ గణేష్

## - కృష్ణవేణి పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు



ఎల్లారెడ్డి జనవరి 24 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులకు బుధవారం రోడ్డు భద్రతపై రవాణా–పోలీసు శాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై గణేష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత మనందరి బాధ్యత అన్నారు. విద్యార్థులు రోడ్డు భద్రత నియమాల గురించి కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు ఎదుటి వాహనాలను దృష్టిలో పెట్టుకొని నెమ్మదిగా ప్రయాణించాలన్నారు రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని ఆయన తెలిపారు రోడ్డుపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వెళ్తేనే మనతో పాటు ఇతరులకు సైతం మంచి జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఆయన తెలిపారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విక్రమ్ మాట్లాడుతూ రోడ్డుపై అతివేగంగా ప్రయాణించడం చట్టరీత్యా నేరం అన్నారు. అతివేగం ప్రాణాంతకమని, ప్రయాణికులు నెమ్మదిగా ప్రయాణించాలని సూచించారు. అలాగే రోడ్డుపై ప్రయాణించేటప్పుడు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ తప్పకుండా ధరించాలని కోరారు. రోడ్డు భద్రత అంశాల గురించి పాఠశాల విద్యార్థులు కనీస అవగాహన కలిగి ఉండాలని, వాటిని తల్లిదండ్రులకు వివరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, ఏఎస్ఐ నర్సింగ్ రావు, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు దుర్గయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరెంట్ వైరుకు తగిలి గుర్తు తెలియని వ్యక్తి మృతి

మోర్తాడ్:(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 24

జిల్లా నిజామాబాద్ బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ మండలనికి చెందిన ధర్మనోళ్ల నర్సయ్య



యొక్క జొన్న పంట నందు ఉన్న కరెంటు వైరుకు గుర్తు తెలియని వ్యక్తి తగిలి ప్రమాదవశాత్తూ అక్కడికక్కడే చనిపోయినాడు. చనిపోయిన వ్యక్తి యొక్క వివరాలు తేయాల్సింది ఉన్నది. చనిపోయిన వ్యక్తి యొక్క వయస్సు: అందజ 40 వరకు ఉండును.


# జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా....

## - నేడు విద్యార్థులతో భారీ ర్యాలీ

ఎల్లారెడ్డి జనవరి 24 ప్రజాకలం ప్రతినిధి : జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో ఉదయం 10 గంటలకు విద్యార్థులు కలిసి భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఎల్లారెడ్డి తహసిల్దార్ మహేందర్ కుమార్ తెలిపారు. స్థానిక ఆర్డిఓ మన్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ ర్యాలీలో ఆయా పాఠశాలల, కళాశాలల విద్యార్థులు, యువకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందన్నారు.

# పాఠశాలలో సరస్వతి మాతా విగ్రహ ఆవిష్కరణ

ఎల్లారెడ్డి జనవరి 24 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ కట్టకింద తండా ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతి మాతా నూతన విగ్రహాన్ని బుధవారం స్థానిక సర్పంచ్ చాందీబాయి తో కలిసి



ఎల్లారెడ్డి ఎంపీపీ మాధవి బాలరాజు గౌడ్ ఆవిష్కరించారు. సర్పంచ్ భర్త బర్మావత్ గోప్యా జ్ఞాపకార్థం సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సర్పంచ్ చాందిబాయి భర్త గోప్యా జ్ఞాపకార్థం పాఠశాలలో సరస్వతి మాత విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ప్రకాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న, పంచాయతీ కార్యదర్శి మల్లికా, అంగన్వాడి టీచర్, వార్డు సభ్యులు గబ్బర్ సింగ్, తండా పెద్దలు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడి పనులను వేగవంతం చేయాలి.

## కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 24: మన ఊరు మనబడి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. బుధవారం పాత పాల్వంచలోని ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ అకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను పరిశీలించారు. పనులు నత్త నడకన జరుగుతున్నాయని వేగవంతం చేయాలని పర్యవేక్షణ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పాఠశాల, అంగన్వాడి కేంద్రాల పరిసరాలు పరిశీలించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పాఠశాల, అంగన్వాడీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రం చేపించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, పంచాయతి రాజ్ డీఈ వెంకటేశ్వర రావు, సిడిపిఓ కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.



# పాదయాత్రగా శబరిమలై వెళ్లి వచ్చిన అయ్యప్ప స్వాములకు సన్మానం

ఎల్లారెడ్డి, జనవరి 24 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం నుంచి శబరిమలై పాదయాత్రగా వెళ్లి వచ్చిన స్వాములను బుధవారం స్థానిక అయ్యప్ప ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. డిసెంబర్ 1 వ తేదీన సువర్ణభూమి మహా పాదయాత్ర, బాన్సువాడ వినయ్ గురుస్వామి ఆధ్వర్యంలో 1400 కిలోమీటర్ల దూరం గల కేరళ రాష్ట్రంలోని శబరిమలకు బయలు దేరి, దర్శనం చేసుకుని మహాపాదయాత్రను విజయవంతంగా ముగించుకుని వచ్చిన స్వాములకు, బుధవారం ఎల్లారెడ్డి పట్టణంలోని స్థానిక హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయం వద్ద, ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి లు శాలువా కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలతో మహాపాద యాత్రను ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేశామని మహాపాదయాత్ర చేసి వచ్చిన స్వాములు ఈశ్వర్ గౌడ్, బాల్ రాజ గౌడ్ , ఆకుల కిష్టయ్య, ప్రవీణ్, మణికంఠ గౌడ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపి మాధవి బాల్ రాజ్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు , ఉపాధ్యక్షులు, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు గురుస్వామి ముదిగొండ చంద్రం స్వామి , ఆలయ పూజారి ముత్యాల శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ పప్పు వెంకటేశం, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన గ్యారంటీ హామీలు నెరవేర్చాలి

## -హామీలు నెరవేర్చకపోతే ప్రజల పక్షాన పోరాడుతాం

## -వెంటనే రైతు బంధు రూ.15 వేలు, రూ.2 లక్షల రుణమాఫీ అందించాలి

## -మహిళలకు ప్రతి నెల రూ. 2500 లు చెల్లించాలి



భీంగల్ :(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 24:బుధవారం రోజున జిల్లా నిజామాబాద్ బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని జాగిర్యాలలో హెల్త్ సబ్ సెంటర్ రూ. 20 లక్షలతో, రూప్లా తండా గ్రామ పంచాయతీ భవనం రూ.20 లక్షలతో, దేవన్ పల్లి జీపి రూ.20 లక్షలతో, లింగపూర్ జీపీ రూ. 20 లక్షలతో, పల్లికొండ హెల్త్ సబ్ సెంటర్ రూ. 12 లక్షలతో, పిప్రి హెల్త్ సబ్ సెంటర్ రూ. 20 లక్షలతో, బడా భీంగల్ లో బస్ షెల్టర్ రూ. 3 లక్షలతో నిర్మించిన భవనాలను ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి గ్యారంటీనీ గ్యారంటీగా వెంటనే అమలు చేయాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసుకుని పూర్తి చేసుకున్న గ్రామ పంచాయతీ, హెల్త్ సబ్ సెంటర్లను ప్రారంభించుకున్నాము. హెల్త్ సబ్ సెంటర్ లలో ఒక ఎంబిబిఎస్ డాక్టర్ ను ఏర్పాటు చేయాలని అప్పటి ప్రభుత్వానికి విన్నవించాము. అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ అంగీకరించారు. ఈ ప్రభుత్వం వెంటనే సబ్ సెంటర్ లలో వైద్యులను నియమించాలి. సబ్ సెంటర్లలో మందులు కూడా అందుబాటులో ఉంచాలి. దీనివల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర వైద్యసేవలు అందుబాటులో ఉంటాయి అని ఎమ్మెల్యే అన్నారు.. కొత్త ప్రభుత్వం ఎన్నో ఆశలు పెట్టింది. హామీలను నెరవేర్చాలి. రైతు బంధు అందరికీ ఇవ్వాలి. ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని చెప్పారు. అలాగే రూ. 2లక్షల ఋణమాఫీ హామీ ఇచ్చారు. వెంటనే రైతు బంధు ఇచ్చి,రుణమాఫీ చేయాలి. కరెంటు బిల్లు కట్టవద్దని ఎన్నికల్లో చెప్పారు. కానీ ఇంటింటికీ వెళ్లి బిల్లులు కొడుతున్నారు. అధికారంలోకి రాగానే కరెంట్ ఉచితంగా ఇస్తామని చెప్పిన మాట నిలబెట్టుకోవాలి. అలాగే మహిళలకు ప్రతి నెల ఇస్తామని హామీ ఇచ్చిన రూ. 2500 గ్యారంటీ హామీ తక్షణమే మొదలు పెట్టాలి. గ్యాస్ సిలెండర్ రూ.500 లకు ఇస్తామని చెప్పినప్పటికీ ఇంకా పాత ధరలోనే ప్రజలు కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఆరు గ్యారంటీ లు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుర్తు చేస్తున్నాను. అమలు చేయకపోతే ప్రజల పక్షాన ఆందోళన చేయాల్సి వస్తుంది.. ప్రజాప్రతినిధులుగా రాజకీయాల్లో ఉండడం అంటే ప్రజల కోసం పనిచేయడమే.ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన నేను బాధ్యత గల ప్రజాప్రతినిధిగా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఎలాంటి ఆందోళనకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపిపి,జెడ్పిటిసి మండల పార్టీ అధ్యక్షులు,సర్పంచ్ లు ఎంపిటిసి లు,మండల నాయకులు, కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు..

# ఆడపిల్ల దేశానికి గర్వకారణం : జూనియర్ సివిల్ జడ్జి సౌమ్య



గజ్వేల్ నియోజకవర్గం:24 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)


ఆడపిల్ల దేశానికి గర్వకారణం అని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సౌమ్య అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గం తిమ్మాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారతదేశంలో జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటున్నామని, ఆధునిక కాలంలో కూడా ఆడపిల్ల పుట్టక ముందు నుండే వివక్ష చూపుతున్నారని పుట్టాక అడుగడుగునా ఆంక్షలు విధిస్తున్నారని, ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్ పేరుతో గతంలో ఆడపిల్లల పై ప్రత్యేక దృష్టి సారించిందని అందులో భాగంగానే స్త్రీ, శిశు సంక్షేమ శాఖ భారత ప్రధానిగా మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ ప్రమాణ స్వీకారం చేసిన జనవరి 24ను భారత జాతీయ బాలికా దినోత్సవంగా 2008 నుండి నిర్వహిస్తోందని ఆమె భారత దేశ తొలి మహిళా ప్రధానిగా 1965 జనవరి 24న ప్రమాణ స్వీకారం చేశారని, సమాజంలో బాలికల సంరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి బాలికల హక్కులు, ఆరోగ్యం, విద్యా, సామాజికంగా ఎదుగుదల అంశాలపై అవగాహన కల్పించడానికి హొజాతీయ బాలికల దినోత్సవం జరుపుతోందని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం కుడా ఈ విషయంపై పూర్తి బాధ్యత తీసుకుందని అందులో భాగంగానే బేటి బచావో బేటి పడావో పథకాన్ని ప్రవేశ పెట్టారని భ్రూణ హత్యలు తల్లి గర్భంలో పెరుగుతున్నది ఆడపిల్ల అని తెలిస్తేనే ఆ ఆడ శిశువును అంతమొందిస్తు న్నారని, ఆ అంతరాన్ని దాటి కళ్లు తెరిచి భూమ్మీదకి వచ్చినా ఆ అమ్మాయి అడుగడుగునా వివక్షకు గురి అవుతోందని, తాజా జనగణన లెక్కల్లోనూ స్త్రీ, పురుష నిష్పత్తిలో ఆందోసళనకరమైన తేడా కనిపిస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి వెయ్యి మంది పురుషులకు 940 మంది మాత్రమే మహిళలు ఉన్నట్లు తేలింది. అలాగే 6 సంవత్సరాల లోపు ఆడపిల్లలైతే ప్రతి 1000 మంది మగ పిల్లలకు 914 మంది మాత్రమే ఉన్నారని, ఆడపిల్లలకు అందించే విద్యావకాశాలు కూడా దయనీయంగా ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ భారతంలో ఆడపిల్లల చదువు లు అంతంత మాత్రంగానే సాగుతున్నాయి. మగపిల్లలతో వారిని పాఠశాల ల్లో చేర్పించినా, కుటుంబ ఆర్థిక అవసరాల కోసమో, ఇతర బాధ్యతలు నెరవేర్చడం కోసమో ఆడపిల్లలను చదువుకు దూరం చేస్తున్నారు. ఉన్నత విద్యావకాశాలు అందుకుంటున్న మహిళలు కూడా నూటికి 10 నుంచి 30 శాతం మాత్రమే ఉండటం ఇందుకు సాక్ష్యం. ఇదే కాక ప్రపంచంలో జరుగుతున్న బాల్య వివాహాల్లో 40 శాతం పైగా భారతదేశంలోనే జరుగుతున్నాయని ఇటీవల యూనిసెఫ్ గణాంకాలను వెల్లడించింది. ఇంతే కాక బాలికల ఉన్నత విద్య మరో సమస్యగా మారింది ముఖ్యంగా కరోనా కాలంలో బాల్య వివాహాలు బాగా జరిగాయి సమాజంలో మంచి మార్పు కావాలంటే మాత్రం తల్లిదండ్రులు ప్రభుత్వాలు ఉమ్మడిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సి.ఐ. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం, రామకృష్ణ, రాజు, నరసింహ చారి, న్యాయవాదులు, సోషల్ వర్కర్లు రంగా చారి, నర్సింహులు మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహ్మా చారి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కేశవ స్మృతి సంవర్ధన సమితి ఉపాధి,శిక్షణ కేంద్ర 7 జట్టు ప్రారంభం

హైదరాబాద్,జనవరి24,(ప్రజా కలం ప్రతినిధి) కేశవ స్మృతి సంవర్ధన సమితి ద్వారా ఉచితంగా ఏర్పాటు చేసిన7జట్టు డ్రైవింగ్ శిక్షణ తరగతులను బుధవారం భాగ్ లింగంపల్లి ఎలైట్ డ్రైవింగ్ స్కూల్ వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ఏ విఠల్ రెడ్డి,రిటేటెడ్ చీఫ్ ఇంజనీర్ శ్రీరామ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి డ్రైవింగ్ శిక్షణ తరగతులకు జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేశవ స్మృతి సమర్ధన సమితి కేశవ నిలయం బర్కత్ పుర వారు ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు అందులో



భాగంగా ఉచితంగా యువతి, యువకులకు డ్రైవింగ్ శిక్షణా తరగతులను అందించడం అభినందన దగ్గర విషయం అని ఇలాంటి సేవా కార్యక్రమాలను యువతి, యువకులు వినియోగించుకుని మంచి వ్యక్తులుగా సమాజంలో నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు రామచందర్, కోశాధికారి మహంకాళి శ్రీకాంత్,సమితి ప్రధాన కార్యదర్శి కొప్పరపు బాలయ్య,డ్రైవింగ్ స్కూల్ యజమాని ఉపేందర్, విద్యార్థినీ, విద్యార్థులు, యువతి,యువకులు నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

## కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

మల్కాజిగిరి,జనవరి24,(ప్రజా కలం ప్రతినిధి) బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు.అనారోగ్యంతో మృతి చెందిన మేకల నవీన్ యాదవ్ దశదినకర్మ లో పాల్గొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నవీన్ యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.కార్యకర్తలకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది అన్నారు.

# ఆడపిల్లల ఎదుగు దలకు సహకారమందిద్దాం

## -ఎంపీపీ మూడవత్ పార్వతి కొండా నాయక్

మఠంపల్లి:ప్రజాకలం ప్రతినిధి, జనవరి 24

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం ఎంపీపీ మూడవత్ పార్వతి కొండ నాయక్ , ఎం.ఈ.ఓ ఛత్రు నాయక్, ఎంపీడీవో జానకి రాములుతో కలిసి జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి ఏటా జనవరి 24 వ తారీఖున జాతీయు బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటాం.ప్రధానంగా దేశంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలపై మాట్లాడటం, ఆడపిల్లల హక్కులపై అవగాహన కల్పించడం, బాలిక విద్య, ఆరోగ్యం, పోషకాహారం, ప్రాముఖ్యత గురించి చర్చించడం, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడం లాంటి ప్రధాన లక్ష్యాలుగా జాతీయ బాలిక దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. మన దేశంలో తొలిసారిగా జాతీయ బాలిక దినోత్సవం జనవరి 24 2008న జరుపుకున్నారు. ఇందిరాగాంధీ భారత దేశ తొలి మహిళా ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. దీనికి చిహ్నంగానే మహిళా సాధికారత లింగ సమానత్వాన్ని ప్రో జాతీయ బాలిక దినోత్సవం మహిళా- శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. లింగ అసమానతతో పోరాడుతున్న సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సవాలను గుర్తించడంలో ఇది కీలకమైన అడుగు.

ఆ తర్వాత క్షీణిస్తున్న పిల్లల లింగ నిష్పత్తి ఇమేజ్ సమస్యను పరిష్కరించడం లక్ష్యంగా 2015లో బేటి బచావో, బేటి పడావో అనే పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. నేటి బాలికల కళ ఏమిటంటేప్రతి అమ్మాయికి ఆమె నేపథ్యం లేదా పరిస్థితి తో సంబంధం లేకుండా ,ఆరోగ్య సంరక్షణ, విద్యా, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు ఉండాలి. బాలికలకు సాధికారత కల్పించాలి.



తద్వారా సమాజానికి ఎంతో మేలు ఈ ఆశయంతోనే ప్రభుత్వ రంగ సంస్థలు సామాజిక సంస్థలు ,జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటారు .సురక్షితమైన వాతావరణంలో స్వేచ్ఛగా హాయిగా ఎదిగే అవకాశాలు ,ఎలాంటి హింస, వివక్ష వేధింపులు లేని సమాజమే నేటి ఆడపిల్లల కల. ఈ కల పండే రోజు త్వరలోనే రావాలని ,ఆశల రెక్కలు విప్పుకొని ,మన ఆడబిడ్డలు హాయిగా ఎగరాలని అందరం కోరుకుందాం. మహిళలకు అవకాశాలు ఇవ్వాలేగాని కుటుంబం, సమాజం, సంస్థల్ని , చివరికి దేశాలను కూడా విజయవంతంగా నడిపిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు.ఆడపిల్లల్ని పుట్టనిద్దాం ,బతకనిద్దాం ,ఎదగనిద్దాం, చదవనిద్దాం ఇదే ప్రతి పౌరుడిని పౌరుడిని నినాదం కావాలి. మన జీవితాలకు అర్థం పరమార్థం శాంతి శ్రేయస్సు తోపాటు ఎనలేని ప్రేమను అందించే బంగారు తల్లులు మన ఆడబిడ్డలు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజుల, డాక్టర్లు సుధాకర్, నాగేందర్, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ బీడీ కంపెనీ ముందు బీడీ కార్మికుల ధర్నా




నిజామాబాద్:(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 24 తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాజరాజేంద్ర చౌరస్తా వద్దగల శివాజీ బీడీ కంపెనీ ముందు 400 మంది బీడీ కార్మికులతో ధర్నా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.రాజేశ్వర్, ఎం.వెంకన్న మాట్లాడుతూ...గత కొన్ని నెలలుగా శివాజీ బీడీ కంపెనీ యాజమాన్యం నాసిరకం తునికాకు, తంబాకు కార్మికులకు ఇస్తూ, నెలకు కేవలం 09రోజులు మాత్రమే పని కల్పిస్తుందని ఆరోపించారు. అవసరం మేరకు నాణ్యమైన తునికాకు, తంబాకు అందివ్వాలని పని దినాలను పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆందోళ నకు దిగివచ్చిన కంపెనీ మేనేజర్ వచ్చే నెలనుండి పనిదినాలు పెంచుతామని, మంచి తునికాకు, తంబాకు ఇస్తామని, వేజ్ స్లిప్పులు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తెన్న, ఎం.సుధాకర్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డి.కిషన్ యూనియన్ జిల్లా నాయకులు డి.సాయరెడ్డి, బి.మురళి, నాయకులు లలిత, చిన్నమల్లవ్వ, భారతి, జమున, బుచ్చమ్మ, వినోద, రాణి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ యాత్ర చూసి భయపడుతున్న బీజేపీ :

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్

గజ్వేల్: 24 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

భారత్ జోడో న్యాయ్ యాత్రను బిజెపి అడుక్కోవడం చూస్తుంటే రాహుల్ గాంధీకి వస్తున్న స్పందన చూసి బిజెపి బయపడుతుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ యాత్ర ముఖ్య ఉద్దేశం కూడా యాత్ర పేరులోనే స్పష్టంగా ఉన్నదని, దేశంలో జరుగుతున్న అన్యాయాల పైన విద్వేష రాజకీయాల నుంచి దేశ ప్రజలను రక్షించడానికి ప్రజలను చైతన్య పరుస్తూ యాత్ర చేస్తున్నారు. గత పది సంవత్సరాలుగా దేశంలో పెరిగిపోయిన అన్యాయాలు బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులను ప్రజలకు వివరిస్తూ బిజెపికి ప్రజాస్వామ్యంపై గాంధీయిజం పై అంబేద్కరిజం పై ఉన్న విద్వేషాన్ని నుంచి ప్రజలను కాపాడడానికి చేస్తున్న ప్రయత్నం సఫలీకృతం అవుతుంటే ప్రజల్లో చైతన్యం వస్తున్న దానిని



చూసి ఓర్వలేక అట్టడుగున ఒక దేశ నాయకులు యాత్రను అడ్డుకోవడం వారి భయానికి అద్దం పడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు జూపల్లి లక్ష్మణ్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాగమొళ్ళ మల్లేశం, బాలు, అజీమ్,బాలాపూర్, దప్పు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మ్యాట్ అందజేత

గజ్వేల్ నియోజకవర్గం: 24 జనవరి (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ మండలం బూరుగుపల్లి గ్రామం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ పరమేశ్వర చారి సౌజన్యంతో మ్యాట్స్ అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ మాజీ అధ్యక్షుడు టీచర్ సత్యనారాయణ మాట్లాడుతూ సమాజ సేవలో లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల కోసం లయన్ పరమేశ్వర చారి మ్యాట్స్ అందజేయడం అభినందనీయం అని మా పాఠశాలతో పాటు మరిన్ని పాఠశాలకు మ్యాట్స్ అందజేసిన లయన్ పరమేశ్వర చారి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిష్టారెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# డ్రైవర్ లేనిదే గమ్య స్థలానికి చేరుకోలేం

## - గజ్వేల్- ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్.

గజ్వేల్:24 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

ప్రతినిత్యం మనం ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి సురక్షితంగా వెళ్లాలంటే వాహనాల ద్వారా ప్రయాణం చేయాల్సిందే. ఆ ప్రయాణం చేయడంలో మనల్ని గమ్యస్థలానికి సురక్షితంగా తీసుకెళ్లేది డ్రైవర్లు. కాబట్టి జనవరి 24 డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా గజ్వేల్- ప్రజ్ఞాపూర్ డిపోలో ఆమె మాట్లాడుతూ ఎంత పని ఒత్తిడి ఉన్న మన డ్రైవర్లు మంచి ప్రావీణ్యంతో బస్సులు నడుపుతూ ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా ట్రాఫిక్ పెరిగిన కానీ మంచి మెలకువలతో బస్సులను నడుపుతూ ప్రయాణికులను గమ్యస్థానాలకు చేస్తున్నారని వారికి గులాబీ పూలను ఇచ్చి సన్మానం చేసి డ్రైవర్ల అందరికీ హార్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని గజ్వేల్- ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ అన్నారు. బుధవారం డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి 108 వాహన డ్రైవర్లు ఎంతో చాకచక్యంగా డ్రైవింగ్ చేస్తూ మనుషుల ప్రాణాలను కాపాడుతున్న డ్రైవర్లు చక్రపాణి గౌడ్, బి.కొండల్ రెడ్డి, టీ.నర్సింలు, ఆర్.నర్సింలు, పి.శ్రీనివాస్, బి.రమేష్ గౌడ్, పి.రాజు, ఏ.కరుణాకర్, ఎస్.భాను ప్రసాద్, జి.స్వామిలను ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.






## హుజుర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా సంపత్ రెడ్డి

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, జనవరి 24

సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా కోతి సంపత్ రెడ్డి ని బుధవారం కౌన్సిలర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం కొంత కాలంగా వైస్ చైర్మన్ గా వ్యహరిస్తున్న జక్కుల నాగేశ్వరావు పై కాంగ్రెస్ కౌన్సిలర్స్ అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టగా అది నెగ్గి జక్కుల నాగేశ్వరావు వైస్ చైర్మన్ పదివిని కోల్పోయారు. వెంటనే మున్సిపల్ లో మెజారిటీ గల కాంగ్రెస్ కౌన్సిలర్స్ తమ వైస్ చైర్మన్ గా కోతి సంపత్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఆల్ ఇండియా బేస్ బాల్ పురుషుల టీం సెలక్షన్




కూకట్ పల్లి, జనవరి 25, ప్రజా కలం ప్రతినిధి: జెఎన్టియూహెచ్ ఆధ్వర్యంలో వీబిఐటి కాలేజీ ఘట్కేసర్ లో ఆల్ ఇండియా బేస్ బాల్ టీం సెలక్షన్స్ ను యూనివర్సిటీ సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ డాక్టర్ దిలీప్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఎంపికైన క్రీడాకారులు అస్సాం రాయల్ గ్లోబల్ యూనివర్సిటీ లో జరిగే ఛాంపియన్ షిప్ లో పాల్గొంటారని యూనివర్సిటీ ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ తెలిపారు.

వైస్ ఛాన్సెలర్ కట్టా నరసింహ రెడ్డి ప్రోత్సహం, సహాయ సహకారాలతో క్రీడాకారు లకు మంచి శిక్షణ తో పాటు వసతి, సదుపాయాలు అందించటంలో వారి కృషి మరువలేనిది ని అన్నారు. ఈ బేస్ బాల్ ట్రాయల్స్ పోటీలో వివిధ అనుబంధ కళాశాల ల నుండి సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ బేస్ బాల్ క్రీడాపోటీలు ఫిబ్రవరి 14 నుండి 18 వ తారీకు వరకు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వీబిఐటి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి ఎస్ శ్రీనివాస్ పిజీకల్ డైరెక్టర్ డాక్టర్ ఏం శ్రీనివాస్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# సిటీ జిమ్ క్రీడా కారుడుకు బంగారు పతకం

## బంగారు పథకం సాధించిన క్రీడాకారుడు ను అభినందించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా




పజాకలం ప్రతినిధి భద్రాచలం జనవరి 24 ముంబైలో డిసెంబర్ 20 నుంచి 24 వరకు జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన గాలి రామ్మోహన్ రావు( ఐటిసి రిటైర్డ్ ఎంప్లాయి ) అనే క్రీడాకారుడు బంగారు పథకాన్ని కైవసం చేసుకున్నాడు.ఈ క్రీడాకారుడు గతంలో కూడా జాతీయస్థాయిలో నాలుగు బంగారు పథకాలను సాధించడం జరిగింది. ఈ బంగారు పథకాలు సాధించిన క్రీడాకారుడును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అభినందించడం జరిగింది. అంతేకాకుండా తర్వాత జరగబోయే ఇంటర్నేషనల్ పోటీల్లో కూడా రాణించాలని సూచించారు. అంతేకాకుండా భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డి ని కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైనటువంటి మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు క్రీడా పరంగా పేరు తీసుకు వస్తున్నటువంటి రామిరెడ్డిని మరియు రామ్మోహన్ రావు గారిని అభినందించడం జరిగింది.

# అంబేద్కర్ జీవిత చరిత్రని పాఠ్య పుస్తకాలలో చేర్చాలి - కర్క నాగరాజు



కూకట్ పల్లి, జనవరి 25, ప్రజా కలం ప్రతినిధి: అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కని ప్రజాభవన్ లో కలిసి 6వ తరగతి నుండి ప్రారంబమయ్యే పాఠ్య పుస్తకాలలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రని వచ్చే విద్యా సంవత్సరం నుండి పాఠ్య పుస్తకాలలో చేర్చాలని, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం పాఠ్య పుస్తకాలలో చేర్చిన విదంగానే ఇక్కడ కూడా ప్రవేశ పెట్టాలని వారికీ వినతి పత్రం ఇచ్చారు. అంబేద్కర్ ఏ విదంగా కష్టపడి చదివి ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారో బావి భారత పౌరులైన విద్యార్థులు తెలుసుకునే అవకాశం ఉంటుందని బట్టి విక్రమార్క కు వివరించినట్లు తెలిపారు.

మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ హైదరాబాద్ నాయకులు శ్రీకాంత్, సదామహేష్, కర్కచిన్న సాయి, జక్కుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన గజ్వేల్ క్రీడాకారులు



గజ్వేల్:24 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

ఈ నెల జనవరి 25 నుంచి 28 వరకు జరిగే 36 వ జూనియర్ నేషనల్ నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ మధ్యప్రదేశ్‌లోని ఖార్గోన్ జిల్లాలో జరిగే పోటీలకు తెలంగాణ తరపునహొబాలికల విభాగంలో గజ్వేల్ కస్తూర్బా గాంధీ పాఠశాలకు చెందిన విద్యార్థులు పదో తరగతి కె. ధరణి, సెకండ్ ఇయర్ ఎం.పి.హెచ్.డబ్ల్యు. పి.అనూష ఎంపిక అవ్వడం జరిగింది. జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినిలను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అనురాధ, పాఠశాల బృందం, పి.ఇ.టీ. జ్యోతి అభినందనలు తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికలకు సంసిద్ధులు కావాలి

## ప్రతి కార్యకర్త ప్రజా క్షేత్రంలో నిలవాలి

**- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యం - కార్యకర్తలకు అండగా ఉంటా**

**- పార్లమెంట్ సమావేశాల్లో పెండింగ్ నిధులు, ప్రాజెక్టులపై కేంద్రాన్ని నిలదీస్తా**

ఖమ్మం జనవరి 24(ప్రజా కలం న్యూస్) ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలనేపథ్యంలో ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో నిలిచి బీఆర్ఎస్ పార్టీ విజయా నికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి బిఆర్ఎస్ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆ పార్టీ లోక్ సభ పక్ష నాయకులు , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వ రరావు స్పష్టం చేశారు బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న ఎంపీ నామ ఉదయం నుంచి ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ ప్రజా ప్రతినిధుల నుంచి , ప్రజల నుంచి ,వివిధ వర్గాల నుంచి వినతులు స్వీకరిం చి వాటి పరిష్కారానికి కృషి చేశారు . ఈ సందర్భంగా ఎంపీ నామా మాట్లా డుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నేపథ్యంలో ప్రతి కార్యకర్త సంసిద్ధులై ఉండాలన్నారుపార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటూ వారికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు .రానున్న పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ నిధులు, పెండింగ్ ప్రాజెక్టులు ఇతర సమస్యల మీద పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని చెప్పారు గురువారం జరిగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా కమిటీ సమావేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించి సంబంధిత అధి కారులతో మాట్లాడి, వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని నామ చెప్పారు. అతి త్వరలో పార్లమెంటు నియోజక వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పార్టీ నాయకులను, కార్యకర్తలను ,అభిమానులు శ్రేయోభిలాషులను కలుస్తానని చెప్పారు. ఈ సందర్భంగా తన దృష్టికి పార్టీ ప్రజా ప్రతినిధులు ,ప్రజలు తన దృష్టికితీసుకొచ్చిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేశారు ఎంపీ నామ. ఎంపీ నామా ను కలిసిన వారిలో ఖమ్మం పార్లమెంటు



నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం, పాలేరు ,మధిర, వైరా, సత్తుపల్లి, కొత్తగూడెం నియోజక వర్గాల నుంచి పార్టీ ప్రజాప్రతినిధులు ,ఎంపీపీలు, నాయకులు,కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఎమ్మెల్యే రాములునాయక్ తో పాటు వివిధ మండలాల పార్టీ నాయకులు తాళ్లూరి జీవన్, దండా పుల్లయ్య , బెల్లం వేణుగోపాల్ ,బాణాల వెంకటేశ్వరరావు , టీఏసీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, పోట్ల శ్రీను, చిరంజీవి, చెరుకుమల్లి రవి, మాలోత్కుంతల, కిషోర్, బోయినపల్లిసుధాకర్ ,వాజేపల్లి లక్ష్మారెడ్డి, చేబ్రోలు మల్లికార్జునరావు, పెంట్యాల పుల్లయ్య ,బోజెడ్ల రామ్మోహన్ రావు ,ఏలూరి శ్రీనివాసరావు, సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ , వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొని నామతో వివిధ సమస్యలపై చర్చించారు

## నరేందర్ మృతి కుటుంబానికి తీరని లోటు

**- నివాళులర్పించిన కాంగ్రెస్ నేత సైదులునాయక్**



కొనిజర్ల, జనవరి 24 (ప్రజా కలం న్యూస్): సమాజానికి ఉపయోగపడే యువకుడు నరేందర్ చిన్న వయసులోనే అకాల మృతిచెందటం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ నేత, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాధావత్ సైదులు నాయక్ అన్నారు. కొనిజర్ల మండలంలోని గద్దలగూడెం గ్రామ సర్పంచ్ పుల్లూరు వెంకన్న కుమారుడు నరేందర్ ఇటీవల హైదరాబాదులో మృతిచెందిన విషయం విధితమే. బుధవారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైదులు నాయక్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబంలో ఎవరు అధైర్య పడోద్దని, అండగా ఉంటామని ధైర్యం కల్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ వార్డు మెంబర్ గుగులోతు నరసింహారావు, గుగులోతు నాగేశ్వరరావు, గుగులోతు శ్రీను, గుగులోతు సోమేశ్వరరావు, ఉన్నారు.

## నూతన డయగ్నిక్ సెంటర్ ప్రారంభం




జనవరి 24 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్/చెన్నారావుపేట) వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్య పేటలో నూతన డయాగ్నిక్ సెంటర్, ల్యాబ్ ను డాక్టర్ కత్తి స్వామి గ్రామీణ వైద్యులు, ప్రారంభించారు ఈ ల్యాబ్ ద్వారా వివిధ రకాల పరీక్షలను కేవలం 5 నిమిషాలలోనే నిర్ధారణ చేయవచ్చును ఇది అత్యంత అధునాతనమైన లేటెస్ట్ టెక్నాలజీ , ఈ అవకాశాన్ని పాపయ్య పేట చుట్టుపక్కల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నారు ప్రారంభోత్సవానికి విచ్చేసిన గవర్నమెంట్ ఏరియా సివిల్ ఆస్పటల్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్,మజ్జిగ రాంబాబు, పిఎసిఎస్ డైరెక్టర్, బి ఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్ గౌడ్,బండి రమేష్,మరాఠీ కట్టయ్య, మొగిలి జనార్ధన్ రెడ్డి ,బౌతు మహేందర్,కంచ యాదగిరి,కోటగిరి నారాయణ,బొల్లెపల్లి శివాజీ,కన్నం మదర్, మెరుగు నారాయణ, అలువాల సుధాకర్,శేఖర్,హాస్పటల్ సిబ్బంది, యమునా, అవినాష్, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అధికారుల చేతుల మీదుగా ఘన సన్మానం.. మెమొంటో బహుకరణ..




చెన్నారావుపేట జనవరి 24 (ప్రజా కలం ప్రతినిధి) బుధవారం బాలికల దినోత్సవం సందర్భంగా చెన్నారావుపేట మండలంలోని తిమ్మరాయన్ పాడు,16 చింతల గ్రామాలను చైల్డ్ ఇష్యూస్ అక్రమ దత్తతలేని గ్రామాలుగా గుర్తించడం జరిగింది. ఈ గ్రామాలకు సంబంధించిన కార్యదర్శులు మమత, రాజులతోపాటు అంగన్వాడీ టీచర్లు అరుణకుమారి,దేవి లను ఉమెన్స్ డెవలప్మెంట్ మరియు చిల్డ్రన్స్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో జిల్లా అధికారి చేతుల మీదుగా శాలువాతో సన్మానించి, మెమొంటోను అందించడం జరిగింది

## ఆధార్ సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్

చెన్నారావుపేట జనవరి 24 (ప్రజా కలం ప్రతినిధి)

చెన్నారావుపేట మండల కేంద్రములోని చెన్నరావుపేట గ్రామ పంచాయతీ బిల్డింగ్ లో నిర్వహిస్తున్న ఆధార్ సేవా కేంద్రాన్ని వరంగల్ జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. కస్టమర్లతో మాట్లాడి ఆధార సేవల గురించి ఎలా ఉన్నాయో తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేస్తూ తగు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ తో పాటు వరంగల్ జిల్లా టీస్ ఆన్లైన్ మీసేవల జిల్లా మేనేజర్ రాకేష్ మరియు టి.ఎస్.టి.ఎస్ మీసేవల జిల్లా మేనేజర్ యుగంధర్ పాల్గొనడం జరిగింది.




## పార్కింగ్ లేని ఐలోని వైన్స్

### ప్రమాదాలు అయ్యే చాన్స్

**- అస్తవ్యస్తంగా రోడ్డుపైనే వాహనాలు పట్టించుకోని యాజమాన్యం**

**- ప్రమాదాలు జరిగితేనే అధికారులు స్పందిస్తా...రేమో??**






జనవరి 24 ఐనవోలు:- (ప్రజాకలం ప్రతినిధి) ఐనవోలు మండల కేంద్రంలో ఉన్న శివసాయి వైన్స్ పార్కింగ్ సదుపాయాలు లేకపోవడంతో మద్యం ప్రియులు రోడ్డు మీదనే వాహనాలు అస్తవ్యస్తంగా పార్కింగ్ చేస్తున్నారు. దాంతో సామాన్య ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఐలోని మల్లిఖార్జున స్వామి ఆలయానికి హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఎక్కువ సంఖ్యలో భక్తులు వస్తుంటారు. వారు కరుణాపురం మీదుగా ఈ దారిగుండానే స్వామి దర్శనానికి రావాల్సి వుంటుంది. దాంతో సహజంగా నే ఈ దారి రద్దీగా ఉండే అవకాశం ఉంది. ఐలోని శివసాయి వైన్స్ వద్దకు రాగానే రోడ్డు మీద వాహనాలు ఇష్టారీతిన పార్కింగ్ చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు జరపమని అడిగితే మద్యం మత్తులో ఉంటున్న వాహన యజమానులు తిట్ల పురాణం అందుకుంటున్నారని సామాన్య ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా మహిళా ప్రయాణికులు రైతులు ఇక్కట్లు పడుతున్నారు. ఇవన్నీ జరుగుతున్నా, వైన్స్ యజమానులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఇక్కట్లకు ఆజ్యం పోస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణిస్తున్న వారికి ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు ఏమీ పట్టించుకోకుండా చోద్యం చూస్తూ ఉండడంతో అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## అగ్రంపాడ్ జాతర బందోబస్తు

## ఏర్పాట్లను పరిశీలించిన సిపి

హన్మకొండ జనవరి 24 ప్రజా కలం ప్రతినిధి

వచ్చే నెలలో జరగబోయే అగ్రంపాడ్ సమ్మక్క -. సారలమ్మ జాతర ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పరిశీలించారు. ఈ రోజు ఉదయం అగ్రంపాడ్ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ ను ఆలయ అధికారులు, పూజలు ఘన స్వాగతం పలికాగా ఇరువురు అమ్మవార్ల గద్దెల వద్ద పోలీస్ కమిషనర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జాతర సంబందించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పరిశీలించందంతో పాటు వాహన పార్కింగ్, క్యూ లైన్లు, పోలీస్ సిబ్బంది వసతులకు కంట్రోల్ రూం ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.



గుడెప్పాడు క్రాస్ రోడ్డు పరిశీలించిన సిపి

త్వరలో జరగబోయే వేడారం జాతర పురస్కరించుకొని గుడెప్పాడు మీదుగా కొనసాగే వాహనాలు రాకపోకలను ఎలాంటి అంతరాయము కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో పాటు ట్రైనీ ఐ.పి.ఎస్ శుభం నాగ్ కు సూచనలు, సలహాలను అందజేశారు.

బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదులు అందజేసే పిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా రీసెప్షన్, కమాండ్ కంట్రోల్ రూం తో స్టేషన్ లోని వివిధ విభాగాల్లో అధికారులు, సిబ్బంది పనితీరును పోలీస్ కమిషనర్ ఆరా తీయడంతో పాటు, పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ట్రైనీ ఐ. పి. ఎస్ శుభం నాగ్, ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ రవిరాజ్, యం. ఆర్. ఓ జగన్ మోహన్, ఇ. ఓ శేషగిరి ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## జనవరి 26న జరిగే బైక్ ర్యాలీని జయప్రదం చేయండి



సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, జనవరి 24

సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ మండల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం పిలుపులో భాగంగా జనవరి 26న హుజూర్ నగర్ మండల కేంద్రంలో జరిగే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ పిలుపునిచ్చారు. బుధవారం హుజూర్ నగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో మండల కమిటీ సమావేశం విన్నపురెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేక విధానాల వలన అవలంబిస్తున్న కార్పోరేటు మతోన్మాద విధానాల మూలంగా దేశంలోని కార్మిక వర్గం రైతాంగం పేద ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించడం జరిగిందని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలను అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు.అదే విధంగా రైతులకు ఉరితాడు బిగించే విధంగా తీసుకొచ్చిన 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దేశంలోని రైతాంగం పోరాటం ద్వారా వెనక్కి తీసుకున్నట్టే తీసుకొని మళ్లీ వాటి అమలకు ప్రయత్నం కొనసాగిస్తుందని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా గత యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను తగ్గించి వ్యవసాయ కార్మికులను మోసం చేస్తుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచుతూ పేదలపై భారాలు మోపుతూ అనేక సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేటు కంపెనీలకు కారు చౌకగా కట్టబెట్టిందన్నారు. ఒకవైపు కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేక విధానాలను దూకుడుగా అవలంబిస్తూ మరోవైపు ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా ప్రజల మధ్య కులాలు , మతాల పేరుతో చిచ్చు పెడుతూ ప్రజలను పక్కదారి పట్టిస్తోందని అందులో భాగంగానే దేశంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను , ఇబ్బందులను పక్కదారి పట్టిస్తూ రాజకీయ లబ్ధి కోసం ఇంకా పూర్తిగా నిర్మాణం కానీ అయోధ్య రామ మందిర ప్రతిష్ట పేరుతో ముందుకు వస్తుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య చేసి వచ్చే పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ని ఓడించడం కోసం దేశంలోని అన్ని జాతీయ కార్మిక సంఘాలు , రైతు సంఘాలు , వ్యవసాయ కార్మిక సంఘాలు , ఆధ్వర్యంలో జనవరి 26న మండల కేంద్రంలో ట్రాక్టర్, మోటార్ సైకిల్, ఆటోల ర్యాలీ, నిర్వహించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక,కర్షక ఐక్యత చాటి కేంద్ర బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు తంగెళ్ల .వెంకట చంద్ర చింతకుంట్ల .వీరయ్య చందాల. బిక్షం షేక్. ఖాసిం వెల్లం శెట్టి. వీరస్వామి నెట్టే .వెంకటేశ్వర్లు సిద్దిల .వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల ఉద్యోగులకు క్రీడా పోటీలు...



సూర్యాపేట:ప్రజాకలం ప్రతినిధి జనవరి24: సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా (4)నియోజకవర్గస్థాయిలో ఆల్ ఎంప్లాయిస్ కబడ్డీ పోటీలు సూర్యాపేట పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించినారు. ఈ నాలుగు నియోజకవర్గాలలో 8 జట్లు పాల్గొనగా అందులోని ప్రథమ బహుమతి హుజూర్ నగర్ నియోజకవర్గం జట్టుకు దక్కింది ద్వితీయ కోదాడకు దగ్గించుకున్నాయి ప్రథమ బహుమతి కెప్టెన్ గా (యూనియన్ బ్యాంక్ ఎంప్లాయ్) దేవరం రవీందర్ రెడ్డి బాధ్యతలు వహించగా టీం సభ్యులు బెల్లంకొండ రామచందర్ గౌడ్,ఏ యస్ ఐ , కస్తాల సునీల్ కుమార్ పి ఇ టి , వడ్లమూడి మస్తాన్ (పంచాయతీ రాజ్ ఓస్ ), ఎరగాని గోవింద్, సీతయ్య, వంశీ, శీను, పీసీ లు, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు ,గోపి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## అనుపమ గ్లామర్ డోస్..

చూడగానే అందమైన చిరునవ్వుతో ఆకట్టుకునే క్యూట్ హీరోయిన్స్ లలో అనుపమ పరమేశ్వరన్ కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ సినిమాలతో కంటే ఈ మధ్య ఫోటోషూట్స్ తోనే కుర్రాళ్ళ మనసును ఎక్కువగా దోచేస్తోంది. సోషల్ మీడియాలో ఏమాత్రం టైమ్ దొరికినా కూడా తన గ్లామరస్ ఫోటోలతో అందాలతో మాయ చేస్తోంది. ఇటీవల కాలంలో అమ్మడు ఒక్కసారిగా తన ఫాలోవర్స్ సంఖ్యను కూడా పెంచుకుంది. ఇక అనుపమ పరమేశ్వరన్ హై గ్లామరస్ పాత్రలు చేస్తే మాత్రం మామూలుగా ఉండదు అనేలా దర్శనమిస్తోంది. రీసెంట్ గా అమ్మడు ఒకవైపు ట్రెడిషన్ ను హైలెట్ చేస్తూనే మరొకవైపు తన గ్లామర్ ను కూడా ఎలివేట్ చేసింది. అందమైన చీరలో అను పాప టాప్ లో తన టాటూ హైలెట్ అయ్యేలా దర్శనమిచ్చింది. అంతేకాకుండా నడుము అందాలు మరింత హైలైట్ అయ్యే విధంగా మరొక స్టిల్ ఇచ్చింది. ఈ ఫోటోలు చూసిన ఓ వర్గం ఫ్యాన్స్ అయితే నిజంగా నమ్మలేకపోతున్నాము అంటూ ఆమె అందాలను పొగిడేస్తున్నారు. ఇక అనుపమ పరమేశ్వరన్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 9 ఏళ్ళు పూర్తయింది. అయితే ఈ తొమ్మిదేళ్ల కాలంలో సక్సెస్ ఫెయిల్యూర్ తో సంబంధం లేకుండా అవకాశాలు అయితే అందుకుంటుంది. గత ఏడాది ఆమె ఐదు సినిమాల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అందులో ముఖ్యంగా కార్తికేయ 2 బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం కూడా ఈ బ్యూటీ చేతిలో మంచి సినిమాలు ఉన్నాయి. అందులో ఏది సక్సెస్ అయినా కూడా మరొక రేంజ్ కు వెళుతుంది అని చెప్పవచ్చు. ముఖ్యంగా టిల్లు స్క్వేర్ క్రేజీ ప్రాజెక్టు పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అలాగే మాస్ మహారాజా రవితేజ ఈగల్ సినిమా ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## అవంతిక గ్లామర్ డోస్ అంతకుమించి..

అవంతిక వందనపు.. ఇప్పుడు ఇండియన్ వైడ్ గా ఈ పేరు చాలా గట్టిగా వినిపిస్తుంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అవంతిక ఒక్కసారిగా సోషల్ మీడియాలో సెన్సేషన్ గా మారిపోయింది. ఈమె గురించి తెలుసుకోవడానికి



ఇంటర్నెట్ లో తెగ వెతికేస్తున్నారు. అమెరికన్ యాక్సెంట్ లో గలగల మాట్లాడుతూ అదరగొడుతున్న ఈ చిన్నది అచ్చు తెలుగు అమ్మాయి. అయితే ఇప్పుడు హాలీవుడ్ లో నటిగా సెన్సేషన్ క్రియేట్ చేయడానికి రెడీ అయిపోయింది. తాజాగా హాలీవుడ్ లో మీన్ గర్ల్స్ అనే మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో అవంతిక లీడ్ రోల్ లో నటించింది. యూత్ ఫుల్ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ గా రిలీజ్ అయినా ఈ చిత్రానికి మంచి ఆదరణ లభిస్తుంది. ఈ మూవీ ప్రమోషన్స్ లో అవంతిక చేసిన సందడితో ఒక్కసారిగా వైరల్ గర్ల్ గా మారింది. దీంతో సోషల్ మీడియాలో ఆమె గురించి తెలుసుకోవడం మొదలెట్టారు. ఈ చిన్నది చైల్డ్ యాక్టర్ గా టాలీవుడ్ లో ఉన్న కెరియర్ స్టార్ట్ చేసింది. బ్రహ్మోత్సవం సినిమాతో చైల్డ్ యాక్టర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అవంతిక మనమంతా, ప్రేమమ్, ఆక్సిజన్, అజ్ఞాతవాసి, లాంటి సినిమాలలో నటించింది. మీరా రాయల్ డిటెక్టివ్ అనే సిరీస్ తో హాలీవుడ్ లోకి అవంతిక ఎంట్రీ ఇచ్చింది. అక్కడి నుంచి వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం లేకుండా వరుసగా అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతుంది. ఇక ఇన్ స్టాలో ఫుల్ యాక్టివ్ గా ఉండే అవంతిక తన గ్లామర్ ఫోటోలని రెగ్యులర్ గా షేర్ చేస్తోంది. అదిరిపోయే లుక్స్, హాట్ ఫోజులుతో కట్టిపడేస్తోంది. రీసెంట్ గా అమ్మడు బ్లాక్ గ్లామరస్ డ్రెస్సులో అమ్మడు స్టన్ అయ్యేలా స్టిల్ ఇచ్చింది. చూస్తుంటే అమ్మడు రాబోయే రోజుల్లో మరీంత డోస్ పెంచేలా కనిపిస్తోంది. ఇండియన్ సినిమాలలో కూడా అవంతికని హీరోయిన్ గా తీసుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ చిన్నది ఫార్చ్యూన్ ఆయిల్ యాడ్ తో నటిగా కెరియర్ స్టార్ట్ చేసింది. దీంతో ఆ యాడ్ కూడా ఇప్పుడు వైరల్ అవుతోంది. స్పిన్, సీనియర్ ఇయర్, మీన్ గర్ల్స్ మూవీస్ తో ఆకట్టుకుంది. ఆమె నటించిన హారస్కోప్ రిలీజ్ కి సిద్ధం అవుతోంది. ఏ క్రౌన్ ఆఫ్ విషెస్ అనే హాలీవుడ్ సిరీస్ లో కూడా అవంతిక లీడ్ రోల్ లో నటిస్తోంది. ఇలా జెట్ స్పీడ్ తో హాలీవుడ్ లో దూసుకుపోతున్న ఈ బ్యూటీ భూమిక అనే తమిళ్ మూవీలో కీలక పాత్రలో చివరిగా నటించింది. ఇన్ స్టాగ్రామ్ లో ఆమె ఫాలోవర్స్ కూడా అమాంతం పెరిగిపోయారు.




## పూజాభలేకర్ హాట్ హాట్ గా

సంచలనాల రాంగోపాల్ వర్మ తెరకెక్కించిన లడ్కీ సినిమాతో పాపులర్ అయిన హాట్ బ్యూటీ పూజా భలేకర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడితో మార్షల్ ఆర్ట్స్ నేపథ్య గల సినిమా తీసి పెద్ద సంచ లనమే సృష్టించాడు. మార్షల్ ఆర్ట్స్ నేపథ్యమే అయినా అమ్మాయిని ఇంచి ఇంచి కొలతలు కొలిచి మరీ ఒంపుసొంపుల్ని రంగరించి డ్కీలో చూపించాడు. అసలు ఆర్జీవీ లెన్సే వేరు.. ఆయన సెన్సే వేరు! ఆ కళ్లలోంచి కథానాయికను చూసే తీరే వేరు! అనిపించక మానదని లడ్కీ తో మరోసారి నిరూపించాడు. లేడీ బ్రూస్లీ పేరుతో కల్లోలమే ఇది అనేలా ఈ సినిమా విజువల్స్ ఓ రేంజ్ లో వెడెక్కించాయి. ఆ సినిమాలో బికినీ ఫోటోలు నెట్టింట అదే రేంజ్ లో దుమారం రేపాయి. అప్పటి నుంచి పూజా ఎక్కడ ఎలా కనిపించినా అక్కడ సంచలనం తప్పరిసరైంది. తాజాగా అమ్మడు మరో హాట్ ఫోటోని షేర్ చేసి ఇన్ స్టాలో సెగలు పుట్టించింది. ఇదిగో ఇక్కడిలా లో దుస్తులో పూజాభలేకర్ హాట్ హాట్ గా చెలరేగింది. చిలకాకు పచ్చ లో దుస్తులలో పూజా ఆవిష్కరించిన తీరుకు యువతలో సలపరం మొదలవ్వడం ఖాయం. అమ్మడు ఆ రేంజ్ స్కిన్ షోతో రచ్చ చేసింది. గుడుంబా శంకర్ స్టైలో జీన్స్ ప్యాట్ ముందు బటన్ ఓపేన్ చేసి లోపల అందాల్ని షూట్ కోసం వదిలేసింది. టాప్ లో పీస్ అంతే ఆకర్షణగా మారింది. ఇలా ముస్తాబై బయటకు వెళ్లే ముందు సెల్ఫీ దిగింది. ఇలాంటి దుస్తుల్లో ఓ 1000 సార్లు ఫోటో సెల్ఫీ దిగినా తప్పేం లేదు అంటూ లవ్ సింబల్ ఎమోజీని పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. కుర్రాళ్ల కామెంట్లకైతే అడ్డు అదుపులేదు. ఎవరి స్టైల్లో వారు చెలరేగుతున్నారు. అమ్మడిలో ఈ యాంగిల్ చూసే కదా లడ్కీ సినిమాలో అవకాశం ఇచ్చాడు. తనని ఎలా జనాల్లోకి వదలితే సంచలనమవుతుందా? పక్కాగా ప్లాన్ చేసుకుని మరీ వదిలాడు. కానీ పూజాకి అటుపై పెద్దగా అవకాశాలు రాలేదు. ఇన్ స్టాలో భారీ ఫాలోయింగ్ ఉన్నా అది అక్కడికే పరిమితమైంది.



## ప్రేమ పుకార్లపై 'లైగర్' బ్యూటీ



స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ -2 సినిమా తో హిందీ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అనన్య పాండే. ఈ అమ్మడు తెలుగు లో విజయ్ దేవరకొండతో కలిసి లైగర్ సినిమాలో నటించిన విషయం తెల్సిందే. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా నిరాశ పరచడంతో సౌత్ లో మళ్లీ అమ్మడు కనిపించలేదు. హిందీలో మాత్రం కంటిన్యూ గా సినిమాలు చేస్తూనే ఉంది. గత కొన్నాళ్లుగా ఈ అమ్మడు బాలీవుడ్ యంగ్ స్టార్ ఆదిత్య రాయ్ కపూర్ తో ప్రేమలో ఉందనే వార్తలు వస్తున్నాయి. వీరిద్దరు కలిసి ఉన్న ఫోటోలు మరియు వీడియోలు కూడా వైరల్ అవ్వడం ఈ మధ్య కాలంలో కామన్ అయ్యింది. సమ్మర్ హాలిడేస్ వృధా ఇటీవల వీరిద్దరు ఒక పార్టీలో కలిసి ఉన్న ఫోటోలు మరియు కలిసి ఐస్ స్కేటింగ్ చేస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దాంతో ఇద్దరు ప్రేమలో ఉన్నారు ఇదే సాక్ష్యం అంటూ కొందరు సోషల్ మీడియా ద్వారా మరియు మీడియాలో హడావుడి చేస్తున్నారు. మీడియాలో వస్తున్న వార్తలపై సోషల్ మీడియా జరుగుతున్న ప్రచారంపై అనన్య పాండే స్పందించింది. మీడియాలో జరుగుతున్న ప్రచారం నాకు బాధను కలిగించలేదు. ఇద్దరం కూడా నటులం. మేము పలు సందర్భాల్లో కెమెరా ముందు యాక్ట్ చేశాం. ఏదో ఒక సమయంలో ఇలాంటివి జరుగుతాయి, ప్రచారం జరుగుతుందని నేను భావించాను అంటూ అనన్య చెప్పుకొచ్చింది. మొత్తానికి మరోసారి తాను ఆదిత్య కపూర్ తో ప్రేమలో లేను అంటూ చెప్పే ప్రయత్నం చేసింది. బాలీవుడ్ వర్గాల వారు మరియు మీడియా వర్గాల వారు మాత్రం అనధికారికంగా వీరిద్దరూ ప్రేమలో ఉన్నారనే ప్రచారం జరుగుతూనే ఉంది. ఏదో ఒక సమయంలో వీరిద్దరు తమ ప్రేమను బాహాటంగా ప్రకటిస్తారేమో చూడాలి.

## ధనుష్ మరో పవర్ఫుల్ కాంబో

కోలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోగా తనదైన ఇమేజ్ తో దూసుకుపోతున్న ధనుష్ వరుసగా సినిమాలు చేస్తున్నాడు. కెప్టెన్ మిల్లర్ సినిమాతో తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ధనుష్ ఇప్పుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో పాన్ ఇండియా మూవీ సెట్స్ పైకి తీసుకొని వెళ్లారు. ఈ సినిమాలో కింగ్ నాగార్జున ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. మల్టీస్టారర్ మూవీగా ఇది తెరకెక్కుతోంది. సార్ సినిమాతో ధనుష్ తెలుగులోకి డైరెక్ట్ ఎంట్రీ ఇచ్చారు. అయితే ఇప్పుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో చేయబోయే మూవీ మాత్రం డిఫరెంట్ కథతో ఉండబోతోందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరో ఇంటరెస్టింగ్ ప్రాజెక్ట్ కి ధనుష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ వినిపిస్తోంది. కోలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ గా హెచ్ వినోత్ కి పేరుంది. సతురంగ వెట్టై మూవీతో దర్శకుడిగా కెరియర్ స్టార్ట్ చేసిన వినోత్ కార్తీతో ఖాకీ మూవీ చేసి బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు. తరువాత అజిత్ తో వరుసగా మూడు సినిమాలు చేశారు. నర్కొండ పరవై, వాలిమై, తునివు మూవీస్ చేశాడు. ఈ మూడు సినిమాలు హిట్ అయ్యాయి. వాలిమై సినిమాలో టాలీవుడ్ హీరో కార్తికేయ విలన్ గా నటించాడు. వీటి తర్వాత కమల్ హాసన్ హెచ్ వినోత్ దర్శకత్వంలో ఒక మూవీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. అయితే ఈ సినిమా స్టార్ట్ కావడానికి టైం పడుతుందని తెలుస్తోంది. దీంతో రీసెంట్ గా ధనుష్ కి ఇంటరెస్టింగ్ స్టోరీ చెప్పి ఒప్పించాడంట. ఈ చిత్రాన్ని లలిత్ కుమార్ సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మించబోతున్నారని తెలుస్తోంది. ఏప్రిల్ నుంచి రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ అయ్యే అవకాశం ఉందంట. అలాగే ఈ మూవీలో టాలీవుడ్ యాక్టర్ సునీల్ కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఇప్పటికే సునీల్ కోలీవుడ్ లోకి అడుగుపెట్టి వరుస అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతున్నారు. ఈ చిత్రంతో మరో ఇంటరెస్టింగ్ రోల్ ని సునీల్ పోషించబోతున్నట్లు తెలుస్తోంది. కమల్ హాసన్ ప్రస్తుతం మణిరత్నం దర్శకత్వంలో థగ్ లైఫ్ మూవీ చేస్తున్నాడు. ధనుష్ తో మూవీ కంప్లీట్ అయిన తర్వాత కమల్ హాసన్ సినిమాని వినోత్ సెట్స్ పైకి తీసుకొని వెళ్లే అవకాశం ఉంది.



## జూలూరు వాసుకి దక్కిన అరుదైన గౌరవం గుండాల గోవర్ధన్ దంపతులు

భూదాన్ పోచంపల్లి (ప్రజా కలం)



మట్టి విగ్రహాలు తయారుచేసి పర్యావరణ పరిరక్షకుడిగా సేవ రత్న, కళాసేవారత్న, సేవ్ ఎర్త్, అవార్డులను అందుకున్న మండల పరిధిలోని జూలూరు గ్రామానికి చెందిన గుండాల గోవర్ధన్ శోభ దంపతులకు అరుదైన గౌరవం దక్కింది. ఈనెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్ భవన్ లో గవర్నర్ తమిళ సై దంపతుల తేనేటి విందు కార్యక్రమానికి ఆహ్వానం లభించింది. పర్యావరణ పరిరక్షణలో తన బాధ్యతను గుర్తించి ఇలాంటి గౌరవం దక్కడం ఆనందంగా ఉందని గోవర్ధన్ తెలిపారు.

## నెగ్గిన అవిశ్వాసం....

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా బ్యూరో,జనవరి 24

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జక్కుల




నాగేశ్వరావు పై కాంగ్రెస్ కౌన్సిలర్స్ ప్రవేశ పెట్టిన అవిశ్వాసం ఎట్టికేలకు గురువారం నెగ్గింది. మొత్తం 28 కౌన్సిలర్లకు గాను 24 మంది కౌన్సిలర్స్ హాజరు కాగా వీరిలో 22 మంది అవిశ్వాసం కు అనుకూలంగా తీర్మానం చేయడం తో వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర రావు పదవి కోల్పోవడం జరిగింది.

## ఈ నెల 25న హైద్రాబాద్ ఎల్ బి స్టేడియంలో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, జనవరి 24

నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గా నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి బి ఎల్ ఏ లు, బూత్ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు,




బ్లాక్ అధ్యక్షులు,డీసీసీ అధ్యక్షులు,పీసీసీ సభ్యులు, సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,ఎంపీపీ లు,జడ్పీటీసీ లు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్లు, డైరెక్టర్లు,పి ఏ సి యస్ చైర్మన్లు, అందరూ హాజరు కావాల్సిందిగా సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ నెల 25వ తారీఖున పైన పేర్కొనబడిన కార్యకర్తలందరూ ఎలబి స్టేడియం కు మధ్యహ్నం 2గంటలకు చేరుకోవాలి. టి పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే సభను ఉద్దేశించి ప్రసంగిచెదరు. విశిష్ట అతిథిగా ఏఐసీసీ తెలంగాణా రాష్ట్ర ఇంఛార్జ్ శ్రీమతి దీపా దాస్ మున్షి హాజరై ప్రసంగించెదరు. పైన పేర్కొనబడిన కార్యకర్తలందరూ తప్పకుండా హాజరు కావాలని విజ్ఞప్తి చేస్తు ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి కో ఆర్డినేటర్ నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం.

## బి.అర్.యస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి చేయూత

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, జనవరి 24

సూర్యాపేట జిల్లా నేరెడుచేర్ల పట్టణానికి చెందిన బి.అర్.యస్ పార్టీ కార్యకర్త అయిన ఒంగోజు శేఖర్ తండ్రి పోతులూరి చారి గత జూలై నెలలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్ వలన మరణించడం జరిగినది. ఈ విషయంపై



స్థానిక పట్టణ ప్రజా ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా పార్టీ తరపున రూ. 2.00 లక్షల చెక్కును మంజూరు చేయించి వారి కుటుంబానికి అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాదెండ్ల శ్రీధర్ , పట్టణ ప్రధానకార్యదర్శి చిత్తలూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, జనవరి 24

సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హైదరాబాద్ కి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కాకర్ల వెంకయ్య కంప్యూటర్ ను బహూక రించారు.బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పోటు వెంకటేశ్వరరావు ద్వారా కంప్యూటర్ ను ప్రధానోపాధ్యాయురాలు జయవాణి కి అందజేశారు. ఈ సందర్భంగా జయ వాణి మాట్లాడుతూ పాఠశాలకు కంప్యూటర్ ను బహుకరించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.దాతల సహకారంతో పాఠశాలలో మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, కొండా వెంకటేశ్వర్లు,శ్రీదేవి,ప్రసాద్, విజయలక్ష్మి,దీనరాణి, అష్మా,శైలజ,శేషగిరి, అన్వేష్,వసంత రావు, జనార్ధన్ రెడ్డి,రవీందర్ రెడ్డి,శేఖర్,మున్నీ,నాగేశ్వరావు,శ్రీకాంత్ పాల్గొన్నారు.



## చేనేత అధికారుల దాడులను నిరసిస్తూ ఆందోళన చేపట్టిన టై అండ్ డై



భూదాన్ పోచంపల్లి (ప్రజా కలం)

ఇక్కత్ పట్టుచీరలకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పోచంపల్లిలో నకిలీ పట్టు చీరలు విక్రయిస్తున్నారని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేసి చేనేత ప్రతిష్టను దిగజార్చారని టై అండ్ డై సంఘం అధ్యక్షుడు తడక రమేష్ అన్నారు. పట్టణ కేంద్రంలో మంగళవారం అధికారులు అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం టై అండ్ డై సంఘం ఆధ్వర్యంలో వస్త్ర దుకాణాలు బందు చేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పోచంపల్లి డిజైన్లను వస్త్రాలపై ప్రింటెడ్ చేయడానికి ముందు నుంచి తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.

ప్రింటెడ్ చీరలను తయారు చేస్తున్న అహ్మదాబాద్, సూరత్ వస్త్ర పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోచంపల్లి డిజైన్లతో మరమగాలపై తయారు చేసిన వస్త్రాలను కూడా ప్రింటింగ్ చీరలని నోటీసులు ఇవ్వడం అధికారుల అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు.

ఎంతోమంది చేనేత కార్మికులు జీవనం సాగిస్తున్నారన్నారు. మరమగ్గాల పై

చేనేత వ్యవస్థను దిగజార్చేలా చేసిన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. చేనేత వస్త్రాలు కొనుగోలు చేసే వినియోగదారులు ఎలాంటి అనుమానాలకు గురికావద్దన్నారు. ఈ కార్యక్రమంలో భారత రవికుమార్, భోగ విష్ణు, గంజి యుగంధర్, మెరుగు శశికళ పాల్గొన్నారు.



## కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ గా యండి అఫ్జల్ బేగ్

కందుకూరు, జనవరి 24, (ప్రజా కలం)

కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచెన్న గారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు నేదునూరు గ్రామనికి చెందిన యండి అఫ్జల్ బేగ్ ని కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ కో -ఆర్డినేటర్ గా నియమించడం జరిగింది. ఈ సందర్బంగా యండి అఫ్జల్ బేగ్ మాట్లాడుతూ నా పైన నమ్మకం తో కందుకూరు మండలంలో పార్టీ ని బలోపేతం చేసి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ ని పటిష్ట పరిచి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లో ఎంపి అభ్యర్థి ని గెలుపించడమే లక్ష్యం గా పని చేస్తానని ఈ సందర్బంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్ రెడ్డి, బుక్క పాండు రంగా రెడ్డి, పాపగాళ్ల రవీందర్, వరికుప్పల బాబు, వత్తుల నారాయణ, పాపగాళ్ల రాజు, మహేశ్వరం మండలం నాయకులు అల్లే కుమార్, ఏపూరి, పోతర్ల తిరుపతయ్య, శ్రీను నర్సింహా, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## సంతోష్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

తుర్కపల్లి(ప్రజాకలం)

మండల కేంద్రానికి చెందిన బోరెడ్డి సంతోష్ తల్లి ఆకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత బుధవారం ఉదయం తుర్కపల్లిలోని సంతోష్ రెడ్డి ఇంటికి వెళ్లి సంతోష్ రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, హనుమంతరెడ్డి,మాజీ ఎంపీటీసీ తలారి శ్రీనివాస్, మాలన్ ఖాన్, గడ్డమీది యాదగిరి, శ్రీనివాస్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

తుర్కపల్లి(ప్రజాకలం)

విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు నేర్పారు. తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో బుధవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని క్రమశిక్షణ తో కూడిన విద్య జీవితాన్ని ముందుకు తీసుకుపోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గా నమిల ప్రసన్న, ఎంఈఓ గా ప్రభాస్, ఉపాధ్యాయులుగా పెండెం అక్షిత, తనిష్క ,నిహారిక ,సువర్చల, హర్ష, శ్రీనిధి ,అప్సరా ,భవిష్య, యశ్వంత్, కౌశిక్, రోహిత్, భూపతి, నరేష్, జేమ్స్, విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సందిల రాజు గౌడ్, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ , బాలకృష్ణ, శైలజ, రాధా, లావణ్య, సంతోషి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## గుర్తు తెలియని శవం లభ్యం

వలిగొండ జనవరి 24 ప్రజాకలం:యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డివల్లి గ్రామ శివారులో భువనగిరి-చిట్యాల ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న కాల్వలో బుదవారం గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పూర్తిగా కాల్చి పడేసినట్లు భావిస్తున్నారు.



## గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే కుంభం





వలిగొండ జనవరి 24 ప్రజాకలం: గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాతాళ్లగూడెంలో ఎమ్మెల్సీ సిడిపి నిధులు 13లక్షల 50 వెలతో నిర్మించిన కమ్యూనిటీ హాలు ప్రారంభం,జాలుకాల్వలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైనా 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడంలో గత ప్రభుత్వం విస్మరించిందని, హామీలతోనే కాలం వెళ్లబుచ్చారని,నియోజక వర్గంలో సాగునీటి కాల్వలకు నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని, మంత్రి కోమటిరెడ్డి సహకారంతో పోచంపల్లి నుండి వలిగొండ వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానని,కరోనా సమయంలో గ్రామాలకు రద్దైన బస్సులను అన్ని గ్రామాలకు పునరుద్ధరిస్తా మని,నియోజక వర్గంలోని అన్ని గ్రామాలను అన్నీ రంగాలలో అభివృద్ధి పర్చడంలో శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలలో ఇప్పటికి 2 గ్యారెంటీలను అమలు చేశామని. కొద్ది రోజులలో మిగతా గ్యారెంటీలను అమలు చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్,జెడ్పిటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి,వైస్ ఎంపిపి బాథరాజు ఉమా బాల నర్సింహా, సర్పంచులు ఉలిపే మల్లేశం, మద్దెల సందీప్ , ఎంపిటిసి మోటే నర్సింహా, పాశం సత్తిరెడ్డి,తుమ్మల యూగందర్ రెడ్డి,గుర్రం లక్ష్మరెడ్డి,బోళ్ల శ్రీనివాస్,గరిసె రవి,నోముల మల్లేష్,బద్దం సంజీవ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డి పల్లె కాల్వను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

వలిగొండ జనవరి 24 ప్రజా కలం: మండల పరిధిలోని గొల్లపల్లికి చెందిన రైతులు ఆ గ్రామంలోని రామసముద్రం చెరువులోకి నీరు రాక పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులకు గురిఅవుతున్నారని ఎమ్మెల్యే ను కోరడంతో వెంటనే గ్రామ సమీపంలో గల ధర్మారెడ్డపల్లె కాల్వను ఆయన బుదవారం పరిశీలించారు.కాల్వకు మరమ్మతులు చేపట్టి చెరువులో నీటిని నింపి రైతులను ఆదుకుంటానని తెలిపారు.అనంతరం గొల్లపల్లి సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి తల్లి సదా లక్ష్మమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందడంతో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్,వైస్ ఎంపిపి బాత రాజు ఉమా బాలనర్సింహా,పాశం సతి రెడ్డి,బోళ్ల శ్రీనివాస్,బెలిదే నాగేశ్వర్,పలుసం సతీష్,గరిసే రవి,పల్లెర్ల సుధాకర్,దైవాధీనం , రాంబాబు,సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## - మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి):** మహేశ్వరం నియోజవర్గం రామకృష్ణా పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఆర్ కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ శ్రీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజాపాలనలో బాగంగా అభయ హస్తం పదకాలు ప్రజలకు అందేవిధంగా చూడాలని, అదేవిధంగా కాలనీల అభివృద్ధి సంక్షేమం పదకాలు పేద ప్రజలకు అందేవిధంగా చూడాలని రేపు 25-01-2024 గురు వారం మధ్యాహ్నం ఎల్ బి స్టేడియంలో జరిగే రాష్ట స్థాయి కాంగ్రెస్ పార్టీ బూత్ ఇంఛార్జి ల సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా వస్తున్నందున బూత్ ఇంఛార్జి లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. పిసిసి సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి కొరకు జండాను మోసిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిలక ఉపేందర్ రెడ్డి, హరిపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ గుప్త నాయకులు తల్లాటి రమేష్ నేత, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ యాదవ్ అక్బర్, కల్యాణ్ యాదవ్, శేఖర్ ముదిరాజ్,పుర్షోతం, శివ, శ్రీధర్ , శ్రవణ్, పెద్ద పూర సైదులు, శ్రీకాంత్ రెడ్డి,పున్న రమేష్, జెల్ల జగన్నాధం, హరి, శ్రీశైలం నగేష్,ఆర్ కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీమతి పున్న



నిర్మలా డివిజన్ మహిళా అధ్యక్షురాలు చిలుకూరి లక్ష్మీ రామాచారి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యూత్ కాంగ్రెస్, నాయకులు, మహిళలు,బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అమీర్పేట్ గ్రామ మున్నూరుకాపు సంఘం నూతన అధ్యక్షులుగా వాడికల పాండయ్య

**మహేశ్వరం జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి):** మహేశ్వరం నియోజకవర్గం అమీర్ పేట్ గ్రామ మున్నూరుకాపు సంఘం నూతన అధ్యక్షులుగా వాడికల పాండయ్య ని ఏకగ్రీవంగా ఏనుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మాజీ కార్యవర్గ సభ్యులు, మూన్నురు కాపు పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా వాడికల పాండయ్య మాట్లాడుతూ సంగం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అందరి సహకారంతో అభివృద్ధికి ముందుకు వెళ్తానని ఆయన అన్నారు.




# సి ఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని కలిసిన టీపిసిసి కార్యదర్శి ఏలిమేటి అమరేందర్ రెడ్డి

**మహేశ్వరం జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ని టీపిసిసి కార్యదర్శి ఏలిమేటి అమరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా వైద్యారోగ్యశాఖలో సమస్యలపై మంత్రి కి ఫిర్యాదు

## యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనిల్ గౌడ్

**కల్వకుర్తి, జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి):** నాగర్ కర్నూల్ జిల్లాలో వైద్యా రోగ్యశాఖలోని పలు అంశాలపై ఇవాళ సెక్రటేరియట్ లో వైద్యారోగ్య శాఖామంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి యూత్ కాంగ్రెస్ తాలుక అధ్యక్షుడు అనిల్ గౌడ్‌హౌ ఫిర్యాదు చేసారు. శాఖా అధికారులు నిమ్మకి నీరెత్తినట్లు వ్యవహిరిస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కల్వకుర్తి లో



కొంతమంది డాక్టర్ లు లాంగ్ స్టాండింగ్ లో ఉద్యోగం చేస్తున్నారని గత ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, అధికారుల అండదండలతో వారి బదిలీలు జరగలేదని మంత్రికి తెలిపారు. సానుకూలంగా స్పందించిన త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోహౌ మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతి గౌడ్ ,ఆమనగల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అండేకర్ రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ తాలుకా కార్యదర్శి జంగయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ తాలుకా కార్యదర్శి ఇమ్రాన్ బాబా, యూత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రంగారెడ్డి జిల్లా చైర్మన్ గా బంగారి రమేష్


## -నియామకపు పత్రం అందిస్తున్న తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జిలుకర రవికుమార్




**కల్వకుర్తి, జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర సాధనకై జరుగుతున్న ఉద్యమములలో జేఏసీలతో కలిసి క్రిస్టియన్ జెఏసి ఒక బలమైన పాత్ర పోషించి నందుకు సంతోషిస్తున్నాం రాష్ట్రం సిద్ధించి పది సంవత్సరాలు గడిచిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమంలో పాల్గొన్న క్రిస్టియన్ జేఏసీ లకు క్రైస్తవులకు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని క్రిస్టియన్ భవన్ నిర్మించడం కూడా విఫలమైందని క్రైస్తవులందరికీ మొండి చేయి చూపి నందున దేవుడే ఆ ప్రభుత్వాన్ని తొలగించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం వచ్చినదని తెలంగాణ లోని నాలుగున్నర కోట్ల ప్రజలు దాన్ని గమనించారని తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జిలుకర రవికుమార్ అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని బాలాపూర్ మండలం లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జేఏసీ చైర్మన్ గా బంగారి రమేష్ నియమించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ ఏర్పాటైన రమేష్ మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రైస్తవులందరికీ మేలు జరుగుతుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అలానే రాష్ట్ర చైర్మన్ కి రాష్ట్ర కార్యవర్గానికి చైర్మన్గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర కో చైర్మన్ మేకల సారయ్య రాష్ట్ర నాయకులు చెరుకూరి రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో బిఆర్ఎస్ కు భారీ షాక్

## జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి శంషాబాద్ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నుండి 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరిక



**శంషాబాద్, రంగారెడ్డి, జనవరి 24, (ప్రజా కలం)** శంషాబాద్ మండల చౌదరి గూడ గ్రామం నుండి బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల నుండి 100 మంది కార్యకర్తలు, నాయకులు, జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డిహౌ శంషాబాద్ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ అధ్యక్షతన, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపదాస్ మున్సి జి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో లోక్ సభ డిప్యూటీ స్పీకర్ నాసిర్ హుస్సేన్, ఫహీం భాయ్ మధు యాస్కి గౌడ్,అంజన్ కుమార్ యాదవ్ కస్తూరి నరేందర్, అనిల్ యాదవ్, ఎంపీటీసీ తొంట గౌతమి అశోక్, సర్పంచ్ లక్ష్మయ్య బంగారం కుమార గామయ్య, మునుగాలా మహేష్, చితబాయ్ సురేష్, సత్తయ్య యాదవ్, ప్రభాకర్,పొగాకు మల్లేష్, సిద్దు, మోహన్ రావు, మంచే కుమార్, రాజు ఉదయ్ , సుమన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్దార్ నగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు


## సర్దార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పబ్బతి సురేందర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కందుల సమత ప్రకాష్ ముదిరాజ్

మహేశ్వరం, జనవరి 24, (ప్రజా కలం) కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సర్దార్ నగర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.సర్దార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పబ్బతి సురేందర్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కందుల సమత ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రజా సంక్షేమ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుల సమత ప్రకాష్ ముదిరాజ్ పబ్బతి సురేందర్ ఆధ్వర్యంలో సర్దార్ నగర్, కందుల శ్రీనివాస్ మౌత్కు అమృత సావిత్రి పార్వతి కుమ్మరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కె ఎల్ ఆర్ తోనే మహేశ్వరం అభివృద్ధి సాధ్యం

## కె ఎల్ ఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కందుల సమత ప్రకాష్ ముదిరాజ్



మహేశ్వరం జనవరి 24, (ప్రజా కలం) కె ఎల్ ఆర్ తోనే మహేశ్వరం అభివృద్ధి సాధ్యం అవుతుందని సర్దార్ నగర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కందుల సమత ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని సర్దార్ నగర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కందుల సమత ప్రకాష్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా సమత ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తాము నిరంతరంగా కృషి చేస్తామని అన్నారు.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com